


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అమూల్ డెయిరీపై సీఎం జగన్‌కు ఎందుకంత ప్రేమ? చిత్తూరు డెయిరీ అభివృద్ధికి 1998లో టీడీపీ ప్రభుత్వం రూ.12 కోట్ల కేటాయించింది. కానీ ఆ డెయిరీని ఆదుకోవడం తన వల్ల కాదంటూ వైఎస్సార్ చేతులు ఎత్తేసారు. 2017లో ఒంగోలు డైరీ అభివృద్ధికి రూ.35 కోట్లు ఖర్చు చేశాం. ఈరోజు జగన్‌రెడ్డి ఈ రెండు డైయిరీలను శాశ్వతంగా మూసేయించాడు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


## యువగళం దెబ్బకు
# జగన్ మైండ్ బ్లాంక్!



4,5

- అందుకే సైకోలను రోడ్లపైకి పంపుతున్నాడు! ◆ నేను పరదాలు కట్టుకొని రాలేదు...సింహంలా వచ్చా!
- సిల్లీ బచ్చాకు బుల్లెట్ దిగింది... అందుకే ఫ్రస్టేషన్ పీక్! ◆ కోర్టు దొంగ కాకాణి అక్రమ సంపాదన రూ.3వేల కోట్లు
- ఊరికో అనంతబాబును తయారుచేసిన బిల్డప్ బాబాయ్ ◆ ముత్తుకూరు బహిరంగసభలో యువనేత నారా లోకేష్

## ఎవరు పెత్తందారు?



7

- వనరుల దోపిడీయే పెత్తందారీ వ్యవస్థ లక్షణం
- పేదల ప్రతినిధిగా చూపించుకునేందుకు జగన్ కుయుక్తులు
- ఆయన పేదల పక్షమా... వారిని భక్షించే పెత్తందారా?

## నిబద్ధతలేని వైసీపీ మేనిఫెస్టో

వివరాలు 10వ పేజీలో..

## చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ఇల్లు జప్తు చేయడం దుర్మార్గం

వివరాలు 12వ పేజీలో..

| యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1884 కి.మీ. | 1-7-2023 నడిచిన దూరం: 15.7 కి.మీ. |
|---|---|---|

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 143వ రోజు



## 01-07-2023

### కాకుపల్లి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం (శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా).

### వైసిపి సైకోల చర్యలకు పరాకాష్ట...ఎన్నికల్లో పోటీ చేశాడని రొయ్యల చెరువులో విషం!

ఈరోజు గోపాలపురం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, కాకుపల్లి వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ నాపై చూపిన అభిమానం మరువలేను. తాళ్లపూడికి చెందిన ఖాదర్ బాషా తన ఆవేదనను తెలియజేస్తూ... గత పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో సర్పంచ్ గా పోటీ చేశానని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు నాపై కక్షగట్టారు. తాళ్లపూడి మెయిన్ సెంటర్లో ఉన్ననా స్థలాన్ని కబ్జా చేశారు, బైక్ దొంగిలించారు. నాకున్న రొయ్యల చెరువులో మందులు కలిపి రొయ్యలు చనిపోయేలా చేశారు. నా మీద ఒకటి తర్వాత ఒకటి తప్పుడు కేసులు పెడుతున్నారు. మంత్రి కాకాణి అనుచరుడు తిక్కవరపు శివకుమార్ రెడ్డి నుండి తనకు ప్రాణహాని ఉందని భయాందోళన వ్యక్తంచేశాడు. మల్లూరు గ్రామస్తులు తమ సమస్య చెబుతూ...మా గ్రామంలోని దేవాలయాలకు చెందిన 7 దొరువులను వైసీపీ నేతలు కబ్జాచేశారు. కొన్ని దొరువుల్లో షెడ్లు, రూములను నిర్మించి సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారని వాపోయారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వాన రాక్షసపాలన సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ ప్రత్యర్థుల ఆర్థికమూలాలను దెబ్బగొడుతూ ఫ్యాక్షన్ సంస్కృతికి తెరలేపారు. ఎన్నికల్లో పోటీ చేశారని మైనారిటీ సోదరుడి భూమిని అక్రమించడం, రొయ్యలచెరువులో విషం కలపడం ఉన్మాద చర్యలకు పరాకాష్ట కాదా? ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్, ఆయన సైకో బ్యాచ్ కి నేను చెప్పేది ఒక్కటే. తెలుగుదేశం పార్టీ కేడర్ మీమాదిరి పేటీఎం బ్యాచ్ కాదు. 70లక్షలమంది పసుపు సైన్యం ఖాదర్ బాషా లాంటి వారికి అండగా ఉంటుంది.

తాళ్లపూడి గ్రామానికి చెందిన వీరయ్య తమ కష్టాలను తెలియజేస్తూ....నేను బీఎస్సీ కంప్యూటర్స్ చదివాను. డిగ్రీ పూర్తయి మూడేళ్లయ్యింది. ఇప్పుడున్న పరిస్థితులు చూస్తే ఈ ప్రభుత్వంలో మాలాంటి వాళ్లకు ఉద్యోగాలు రావని తేలిపోయింది. సచివాలయం ఉద్యోగాలను కూడా ఎమ్మెల్యే కాకాణి రూ.10లక్షలకు అమ్ముకున్నారని నియోజకవర్గంలో చెప్పుకుంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కూలీ పనులకు వెళుతున్నానని చెప్పాడు. ముత్తుకూరుకు చెందిన రాజు మాట్లాడుతూ...కృష్ణపట్నం పోర్టుకు అనుకుని ఉన్నా మా గ్రామస్తులకు ఉద్యోగాలు లేవు. పోర్టులో ఉద్యోగాలను స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, నాయకులు అమ్ముకుంటున్నారు. చెన్నై వెళ్లి సెక్యూరిటీ గార్డులుగా, రోజువారీ కూలీలుగా పనులు చేసుకోవాల్సి వస్తోందని తెలిపాడు. జగన్ పాలనలో రాష్ట్రంలో యువత పరిస్థితి ఎలా తయారైందనడానికి ఇక్కడి పరిస్థితులు అద్దం పడుతున్నాయి.

ముత్తుకూరులో కొందరు స్థానికులు సర్వేపల్లి ఎమ్మెల్యే, వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి చిట్టాను నాకు అందజేశారు. ఈయన ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వావిలేటిపాడులో దళితుల 4.70 ఎకరాల భూమిని కబ్జా చేశాడు. 2014 ఎన్నికల్లో కల్తీ మద్యం పంచి అమాయకుల ప్రాణాలు బలిగొన్నాడు. సోమిరెడ్డికి వెయ్యి కోట్ల ఆస్తి ఉన్నట్టు దొంగ డ్యాకుమెంట్లు తయారు చేయించాడు. ఆ కేసులో శిక్ష తప్పదని ఏకంగా కోర్టులోనే దొంగతనం చేశాడు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి తెలియకుండానే ఆయన పేరు మీద గ్రావెల్ కొట్టేశాడు. విరువూరు రీచ్ నుండి కర్ణాటక, తమిళనాడుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. ఏపీ జెన్ కో ప్రాజెక్టులో నుంచి వచ్చే బూడిదను కూడా వదలడం లేదు. పంటపాళెం, కృష్ణపట్నం పోర్టు దగ్గర టోల్ గేట్లు పెట్టి కంటైనర్లు, లారీలు, ట్యాంకర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాడు. వెంకటాచలం మండలం కాకుటూరులో హైవేపక్కన ఉన్న రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను తమ బినామీల పేర్లతో రికార్డుల్లోకి ఎక్కించేశాడు. కనుపూరు కాలువ పరిధిలో చేయని పనులను చేసినట్టుగా చూపి రూ.43 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులను పనులు చేయకుండానే చేసినట్టు రికార్డుల్లో నమోదు చేసి స్వాహా చేశాడు. సర్వేపల్లిలో ఎవరు లే అవుట్ వెయ్యాలన్నా ఎకరాకు రూ.10 లక్షలు కప్పం కట్టాలట. ఇలా సంపాదించిన డబ్బుతో జగన్ ప్యాలస్ కి దీటుగా నెల్లూరులో రాయల్ ప్యాలస్ కట్టాడు. నాలుగేళ్లలో మంత్రి కాకాణి 3వేల కోట్ల పాపపు సొమ్ము పోగేశాడు. ఇటువంటి అరాచకశక్తుల ఆటకట్టించడానికే నేను యువగళం పాదయాత్ర ప్రారంభించాను. ప్రజలంతా నాతో గొంతుకలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం: **1884** కి.మీ.
నిన్న నడిచిన దూరం: **15.7** కి.మీ.
**144**వ రోజు పాదయాత్ర వివరాలు **(2-7-2023)**:
నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం
(ఎస్ పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా)
సాయంత్రం

**4.00** - కాకుపల్లి క్యాంప్ సైట్ నుండి పాదయాత్ర ప్రారంభం.
**4.45** - ధనలక్ష్మీపురంలో స్థానికులతో మాటామంతీ.
**5.00** - ధనలక్ష్మీపురం జంక్షన్ లో స్థానికులతో సమావేశం.
**5.15** - గుండ్లపాలెంలో స్థానికులతో సమావేశం.
**5.45** - వడ్డెపాలెం - నారాయణ మెడికల్ కాలేజీ జంక్షన్‌లో స్థానికులతో సమావేశం.
**6.00** - పార్థసారధి నగర్‌లో స్థానికులతో మాటామంతీ.
**6.20** - ఆకుతోట జంక్షన్‌లో ఎస్సీ సామాజికవర్గీయులతో సమావేశం.
**6.50** - అపోలో హాస్పిటల్ జంక్షన్‌లో స్థానికులతో మాటామంతీ.
**7.05** - హరనాథపురంలో స్థానికులతో సమావేశం.
**7.20** - ఆనం వెంకటరెడ్డి సర్కిల్ లో స్థానికులతో మాటామంతీ.
**8.00** - అనిల్ గార్డెన్స్ విడిది కేంద్రంలో బస.



### అంతర్జాతీయ వేదికగా తెలుగు సినిమా

తెలుగు చలనచిత్రాలను అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలు వేదికగా ప్రదర్శించే స్థాయి సినిమాలను తొలిగా అందించిన ఘనత అన్న ఎన్.టి.ఆర్. సొంతం.

మల్లీశ్వరి - ఆసియా పసిఫిక్ ఫిలిం ఫెస్టివల్ 1951
పాతాళ భైరవి - ఇండియా ఇంటర్‌నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 1952
మాయా బజార్ - ఆఫ్రో ఆసియన్ ఫిలిం ఫెస్టివల్ 1957
నర్తనశాల - ఆఫ్రో ఆసియన్ ఫిలిం ఫెస్టివల్ 1963

- టి.డి. జనార్ధన్





### జనరల్ సెక్రటరీ...

ఆగస్టు సంక్షోభంలో తన శ్రమకి గుర్తింపుగా జనవరి 1986లో పార్టీ జనరల్ సెక్రటరీగా అన్న గారిచే నియమితులయ్యారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



చైతన్యరథం

## సర్వేపల్లి నియోజకవర్గంలో...

# దుమ్మురేపిన యువగళం!

- ముత్తుకూరులో బహిరంగసభకు పోటెత్తిన జనం
- అడుగడుగునా యువనేతకు జన నీరాజనాలు
- నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అపూర్వస్వాగతం



సర్వేపల్లి:యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో దుమ్మురేపింది. అడుగడుగునా యువనేత లోకేష్‌కు సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 143వ రోజు యువగళం పాదయాత్ర సర్వేపల్లినియోజకవర్గం గోపాలపురం క్యాంప్‌సైట్ నుంచి ప్రారంభమైంది. ముత్తుకూరులో నిర్వహించిన బహిరంగసభ జనసునామీని తలపించింది. కిలో మీటర్ మేర నలువైపులా రోడ్లు జనంతో నిండిపోయాయి. లోకేష్‌కు సమస్యలు చెప్పుకునేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి తరలివచ్చారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న భవనాలపైకి ఎక్కి లోకేష్‌కు అభివాదం తెలిపారు. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న యువనేత...టీడీపి అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. గోపాలపురం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర... ముత్తుకూరు, కుమ్మరిమిట్ట, మల్లూరు, తాళ్లపూడి, బ్రహ్మదేవం, పిడతపోలూరు, జ,గాల కండ్రిగ, వరిగొండ, గుమ్మలపాలెం మీదుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కాకుపల్లి చేరుకుంది. కాకుపల్లి జ్వాలాముఖి ఆర్చి వద్ద పాదయాత్ర నెల్లూరు రూల్ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో యువనేతకు పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. బాణాసంచా మోతలు, డప్పు శబ్దాలు, గరగ నృత్యాలతో రూరల్ నియోజకవర్గంలో జాతరను తలపించింది. 143వ రోజున యువనేత లోకేష్ 15.7 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 1884కి.మీ. మేర పూర్తయింది.

## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### పోర్టు దగ్గరున్నా ఉపాధి అవకాశాలు లేవు

కృష్ణపట్నం పోర్టుకు ఆనుకున్న ఉన్నా మా గ్రామస్తులకు ఉద్యోగాలు లేవు. పోర్టులో ఉద్యోగాలను స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, నాయకులు అమ్ము కుంటున్నారు. అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే కాంట్రాక్టు ఉద్యో గాలు ఇప్పిస్తున్నారు. సామాన్యులెవరూ పోర్టు పరిధిలోకి వెళ్లే పరిస్థితి కూడా లేదు. చెన్నై వెళ్లి సెక్యూరిటీ, కూలీ పనులు, తాపీ పనులు చేయాల్సివస్తోంది. మా గ్రామంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక కూలీపనులకు వెళుతున్నారు.

- రాజు, ముత్తుకూరు

### కోనేటిని పట్టించుకునే వారు లేరు

మా గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయా నికి కోనేరు ఉంది. నాలుగేళ్లుగా ఈ కోనేటి నిర్వహణను అధికారులు, నాయకులు గాలికొదిలేశారు. కోనేరు మురుగునీటితో నిండి శిథిలావస్థ స్థితిలో ఉంది. నాయకులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడం లేదు. కాంట్రాక్టరు బిల్లులు రావడం లేదని పనులు వదిలేసి వెళ్లిపోయాడు.

- సుహాసిని, లక్ష్మీనరసాపురం, కప్పలదొరువు

### మురుగునీటిలో ఇబ్బంది పెడుతున్నాం

మా గ్రామంలో అంతర్గత రోడ్లులేవు. కొన్ని రోడ్లుకు మాత్రమే సీసీ రోడ్లు నిర్మించారు. డ్రైనేజీలు లేక మురుగునీటిని రోడ్లపైకి వదిలేయాల్సిన దుస్థితి. గ్రామంలోని అత్యధిక ప్రాంతం మట్టిరోడ్లు మీద నిలిచిన నీళ్లను తొక్కుకుంటూ తిరగాల్సివస్తోంది. వర్షాకాలం రోడ్లపైకి రాలేని పరిస్థితి. ఎమ్మెల్యే, మంత్రి ఒక్కసారి కూడా మాగ్రామానికి రాలేదు.మా సమస్యల్ని పట్టించుకోలేదు. వైసీపీ నాయకులకు మా సమస్యల్ని చెప్పుకుంటే చూద్దాంలే అని తప్పుకుని తిరుగుతున్నారు.

- ఝాన్సీ, కప్పలదొరువు.

### డిగ్రీ చదివి కూలి పనులకు వెళుతున్నా!

నా తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తే డిగ్రీ బీఎస్సీ కంప్యూటర్స్ చదివాను. డిగ్రీ పూర్తయ్యి మూడేళ్లయ్యింది. ఈ ప్రభుత్వంలో మాలాంటి వాళ్లకు ఉద్యోగాలు రావని తేలిపోయింది. సచివాలయం ఉద్యోగాలను కూడా ఎమ్మెల్యే కాకాణి రూ.10లక్షలకు అమ్ముకున్నారని నియోజకవర్గంలో చెప్పుకుంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కూలీ పనులకు వెళుతున్నాను. సబ్సిడీ లోన్ ఇప్పిస్తే స్వయం ఉపాధి మార్గం ఏర్పాటు చేసుకుంటానని వైసీపీ నాయకులను అడిగితే కనీసం ఒక్కరు కూడా పట్టించుకోలేదు.

- వీరయ్య, తాళ్లపూడి గ్రామం.




చైతన్యరథం

- అందుకే సైకోలను రోడ్లపైకి పంపుతున్నాడు!
- నేను పరదాలు కట్టుకొని రాలేదు... సింహంలా వచ్చా!
- సిల్లీ బచ్చాకు బుల్లెట్ దిగింది... అందుకే ఫ్రస్టేషన్ పీక్!
- కోర్టు దొంగ కాకాణి అక్రమ సంపాదన రూ.3వేల కోట్లు
- ఊరికో అనంతబాబును తయారుచేసిన బిల్డప్ బాబాయ్
- ముత్తుకూరు బహిరంగసభలో యువనేత నారా లోకేష్

# యువగళం దెబ్బకు జగన్ మైండ్ బ్లాంక్!



సర్వేపల్లి:యువగళం పాదయాత్ర ఫ్లాప్ అని కోర్టు దొంగ అంటున్నాడు, నెల్లూరు సిల్లీ బచ్చా జనమే లేరని అంటున్నాడు, ఇంత మంది మాట్లాడుతున్నారు అంటే అర్థం ఏమిటి? యువగళం బొమ్మ బ్లాక్ బస్టర్ అని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ముత్తుకూరు జంక్షన్‌లో జరిగిన బహిరంగసభకు నియోజక వర్గం నలుమూలల నుంచి భారీఎత్తున జనం హాజరయ్యారు. సభలో లోకేష్ మాట్లాడుతూ యువత దెబ్బకి జగన్‌కి దిమ్మతిరిగింది. యువగళాన్ని ఎటాక్ చెయ్యమని మంత్రులను, మాజీ మంత్రులను రంగంలోకి దింపాడు. సింహపురిలో నేను సింహంలా అడుగు పెట్టాను. నేను పరదాలు కట్టుకొని యాత్ర చెయ్యడం లేదు. యువగళానికి వస్తున్న రెస్పాన్స్ చూసి పిల్ల సైకోలు రోడ్ల మీదకి వచ్చి మొరుగుతున్నాయి. హాఫ్ నాలెడ్జ్ సిల్లీ బచ్చా అభివృద్ధి మీద చర్చ అనగానే తోకముడిచాడు. సిల్లీ బచ్చా సీటు గల్లంతు అయ్యిందని తెలిసి, ఫ్రస్టేషన్ లో సొంత పార్టీ నాయకుల్ని, ఆఫ్ ది రికార్డ్ జగన్‌ని బండ బూతులు తిడుతున్నాడు. పాపం ఫ్రస్టేషన్ పీక్స్‌కి వెళ్లి సెక్యూరిటీ గార్డ్స్ మీద దాడులకు దిగుతున్నాడు. పిల్ల కాలువ తవ్వడం రాని వాడు.. పర్సెంటా, అర పర్సెంటా తొందర ఎందుకన్నా, వెయిటు.. వీ విల్ కంప్లీట్ థిస్ ప్రాజెక్ట్ బై 2021 డిసెంబర్ అన్నాడు. ఇప్పుడు ఆయనకే బుల్లెట్ దిగింది.

## యువగళం దెబ్బకి మైండ్ బ్లాంక్!

యువగళం... మనగళం...ప్రజాబలం. జగన్ పోలీసుల్ని పంపాడు మనం ఆగలేదు, వైసిపి సైకోల్ని పంపాడు తగ్గలేదు. సైకోలు కోడిగుడ్డు వేస్తే పసుపు సైన్యం అమ్లెట్ వేసి పంపారు. భయం మా బయోడేటా లో లేదు బ్రదర్. బాంబులకే భయపడని బ్లడ్ మాది. రాసిపెట్టుకోండి యువగళంతో వైసిపి కి ఎండ్ కార్డ్ పడబోతోంది. చంద్రబాబు అంటే బ్రాండ్...జగన్ అంటే జైలు. చంద్రబాబు గారిని చూస్తే కియా గుర్తొస్తుంది. జగన్ ని చూస్తే కోడికత్తి గుర్తొస్తుంది. ఫ్యాక్స్ కాన్, హెచ్ సిఎల్, టిసిఎల్ చంద్రబాబు గారి బ్రాండ్లు...బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ జగన్ బ్రాండ్లు.

## పుణ్యభూమిపై పాదయాత్ర చేయడం అదృష్టం

సర్వేపల్లి జనసునామీ సూపర్. మా తాత గారు, మా నాన్న గారు అంత మంచి పేరు వస్తుందో రాదో నాకు తెలియదు. వారికి చెడ్డ పేరు మాత్రం తీసుకురాను. నాపై అనేక ఆరోపణలు చేశారు. ఒక్కటి కూడా నిరూపించలేకపోయారు. దేశానికే వెలుగునిచ్చే దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు, కృష్ణపట్నం పోర్టు సర్వేపల్లి సొంతం. భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమం. మస్తానయ్య దర్గా, వేళాంగిణి మాత చర్చి ఉన్న పుణ్యభూమి సర్వేపల్లి. ఎంతో ఘన చరిత్ర ఉన్న సర్వేపల్లి నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

## బిల్డప్ బాబాయ్ జగన్!

జగన్ ఒక బిల్డప్ బాబాయ్. ఆయన బిల్డప్‌కి రియాలిటీకి తేడా మీకు తెలియాలి. రెండు ఉదాహరణలు చెబుతాను. మొదటిది సత్య నాదెళ్ల. జగన్ ఇంటికో సత్య నాదెళ్లను తయారు చేస్తానని ప్రకటించాడు. ఇది బిల్డప్. రియాలిటీ ఏంటో తెలుసా? ఊరికో అనంతబాబుని తయారు చేసాడు. బిల్డప్ బాబాయ్ ఒక్క కంపెనీ తీసుకురాలేదు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కానీ ఇంటికో సత్యనాదెళ్ల అంటున్నాడు.చేసిందిఏంటి? ఊరికో అనంతబాబుని తయారు చేసి ఏపీని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మార్చాడు. రెండో ఉదాహరణ రూ.3వేల పెన్షన్. టిడిపి హయాంలో 50వేల లోపు ఉన్న రైతు రుణాలు అన్నీ ఒకే సంతకంతో మాఫీ చేస్తే, ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ మొత్తం లక్షా యాభైవేలు ఒకే సారి మాఫీ చెయ్యాలని రచ్చరచ్చ చేసాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2వేల పెన్షన్‌ని రూ.3 వేలకు పెంచుతానని జగన్ బిల్డప్ ఇచ్చిన జగన్, సీఎం అయిన తరువాత రూ.750 రూపాయల పెన్షన్ పెంచడానికి నాలుగేళ్లు పట్టింది.

## ఫిటింగ్ అండ్ కటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100రూపాయలు పోతుంది.అదిఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడేబాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. జగన్‌కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. కేజీ టొమాటో ధర. రూ.124, పచ్చిమిర్చి ధర రూ.100. పేదలు ఎలా బ్రతకాలి? జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను.అన్న క్యాంటిన్ కట్,పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్,చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్.

## మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి!

జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. మీ కష్టాలు చూసాను... కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:-18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు. 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## యువగళం నిధితో యువతకు అండ!

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## మోటార్లకు మీటర్లు అన్నదాతకు ఉరితాళ్లు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాళ్లుగా మారనున్నాయి. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతక సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది.ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# యువగళం దెబ్బకు జగన్ మైండ్ బ్లాంక్!

## బిసిలకు రక్షణ కల్పించేందుకే ప్రత్యేక చట్టం!

బీసీలు పడుతున్న కష్టాలునేనుచూసాను.ఈ ప్రభుత్వంవచ్చాక బిసిలపై 26వేల అక్రమకేసులు పెట్టారు. నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చినవెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణచట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్‌పాలనలో దళితుల్ని ఎలాచంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపినాయ కులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించినవారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడైనా దళితులపై దాడి జరిగిందా?

## మైనారిటీలకు జగన్ చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురి చేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా.ఇలా ఎంతోమంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేస్తాం.రెడ్డి సోదరు లుకూడా ఆలోచించాలి. 2019ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్‌ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకుకనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమానగౌరవం ఇచ్చింది ఒక్కటిడిపి మాత్రమే.

## టిడిపి హయాంలోనే నెల్లూరు జిల్లా అభివృద్ధి!

2014లో మాకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టిడిపికి మూడు సీట్లే ఇచ్చారు. అయినా నెల్లూరు జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాం. సాగు, తాగునీటి ప్రాజెక్టులు,టిడ్కో ఇళ్లు నిర్మించాం. ఒక్క నెల్లూరు సిటీని అభివృద్ధి చెయ్యడానికే 4,500కోట్లు ఖర్చు చేసాం. నెల్లూరు సిటీలో వెయ్యికోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తే.నాలుగేళ్లలో 100కోట్లు ఖర్చుచేసి పూర్తి చెయ్యలేని వేస్ట్ ప్రభుత్వం మీది. ఒక్క నెల్లూరు టౌన్ లోనే 17 వేల టిడ్కో ఇళ్లు కట్టాం. నెల్లూరు బ్యారేజ్ 90 శాతం,సంగం బ్యారేజ్ 70శాతం,ఎస్ఎస్ కెనాల్ పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క రోజు సరిపోదు. కోపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ అధ్వర్యంలో ఉన్న 70వేల ఎకరాల్లో రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలుఇచ్చాం.తెలుగుగంగ ప్రాజెక్టుకింద 2.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే అటవీ అనుమతులు లేక కేవలం లక్షఎకరాలకు మాత్రమే సాగునీరు అందేది. టిడిపి హయాంలో కేంద్ర ప్రభుత్వంతో పోరాడి అటవీఅనుమతులు తీసుకొనిఅదనంగా జిల్లాలో మరో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం.

## నెల్లూరుకు పరిశ్రమలు తెచ్చింది మేమే!

టిడిపి హయాంలో నెల్లూరు జిల్లాకి 73పరిశ్రమలు తీసుకొచ్చాం.వాటి ద్వారా 18వేల కోట్ల పెట్టుబడి, 32వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. గమేషా విండ్ టర్బైన్స్, థర్మల్ పవర్ టెక్, సీపీ ఆక్వాకల్చర్, ఫెడోరా సీ ఫుడ్స్, అంజని టైల్స్, ఇండస్ కాఫీ ప్రై.లి, సౌత్ ఇండియా కృష్ణా ఆయిల్ అండ్ ఫాట్స్ ప్రై.లి,జెల్ కాఫ్స్ ఇండస్ట్రీస్,యూపీఐ పాలిమర్స్, పిన్నే ఫీడ్స్, బాస్ఫ్ ఇండియాలి., దొడ్ల డెయిరీ, పెన్వేర్ ప్రొడక్ట్స్ ప్రై.లి,అమరావతి టెక్స్ టైల్స్, అరబిందో ఫార్మా,ఓరెన్ హైడ్రోకార్బన్స్ లాంటి ఎన్నో కంపెనీలు వచ్చాయి. నెల్లూరు జిల్లాకి చంద్రబాబు గారు చేసింది జగన్ చెయ్యాలంటే నాలుగు జన్మలెత్తాలి.

## బెట్టింగ్ మాఫియాకు అడ్డాగా మార్చేశారు!

2019లో ప్రజలు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10కి 10 సీట్లు వైసిపికి ఇచ్చారు. నెల్లూరు జిల్లాని వైసిపి నేతలు నాశనం చేసారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్, క్రికెట్ బెట్టింగ్ మాఫియాలకు అడ్డాగా మార్చేసారు.



మూడు కీలక పోస్టులు నెల్లూరు జిల్లాకి వచ్చాయి. కోర్టుదొంగ వ్యవసాయశాఖ మంత్రి అయ్యా డు. అయన 8 కేసుల్లో నిందితుడు. రైతుల సమస్యలు పట్టించుకోడు. కల్తీ మద్యం మీద అయనకి ఫుల్లు అవగాహన ఉంది. కల్తీ విత్తనాల మీద అవగా హన లేదు. అకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఈయన కల్తీ లిక్కర్ తయారీలో బిజీగా ఉంటాడు. ఈయన వలన జిల్లాలో ఒక్క రైతుకి న్యాయం జరగలేదు. ఇక మరో కీలకశాఖ పరిశ్రమలశాఖ మంత్రిగా గౌతమ్‌రెడ్డిగారికి అవకాశం వచ్చింది. పాపం ఆయన కంపెనీలు తేవాలి అని ప్రయత్నం చేసినా జగన్ పరిపాలన చూసి ఎవరూ రాలేదు. తెచ్చిన ఒకే ఒక్క సెంచురీ ప్లే వుడ్ కంపెనీని జగన్ ఇతర జిల్లాకి ఎత్తుకుపోయాడు. నెల్లూరు జిల్లాకి ఒక్క పరిశ్రమ రాలేదు. మూడు కీలక శాఖలు నెల్లూరు జిల్లాకి వచ్చింది గుండు సున్నా.

## సర్వేపల్లికి కాకాణివల్ల ఒరిగిందేమిటి?

సర్వేపల్లి రూపురేఖలు మార్చేస్తాడని రెండు సార్లు మీరు కాకాణి. గోవర్ధన్‌రెడ్డిని గెలిపించారు. సర్వేపల్లి అభివృద్ధి చెందిందా? ఒక్కరి జీవితంలోనైనా మార్పు వచ్చిందా? సర్వేపల్లిని గాలికొదిలేసి కాకాణి దొంగ సంతకాలు, కల్తీ మద్యం, కోర్టు దొంగతనాల్లో బిజీగా ఉన్నాడు. అందుకే ఆయనకు కోర్టు దొంగ అని పేరు పెట్టా. టిడిపి హయాంలో సర్వేపల్లి అభివృద్ధికి కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఉంది.కోర్టు దొంగ హయాంలో అక్రమ మైనింగ్, భూదందాలు, కక్షసాధింపులకు అడ్డాగా మారింది. టిడిపి హయంలోనే సర్వేపల్లి అభివృద్ధి జరిగింది. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారు పోరాడి 2వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసారు.

## వెంకటాచలాన్ని అభివృద్ధి చేసింది మేమే!

అర్బన్ ప్రాజెక్టు కింద వెంకటాచలం మండలాన్ని ఎంపిక చేసి రూ.116కోట్లతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాం. రూ.62కోట్లతో కండలేరు ఎడమ కాలువకు లిఫ్ట్ ఏర్పాటుచేసి 23వేల ఎకరాలకు సాగునీరు అందించాం. దేగపూడి - బండేపల్లి లింక్ కెనాల్ ఏర్పాటు కోసం రూ.23 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం. కోర్టు దొంగ కమిషన్ కోసం ఆ పనులు నిలిపేసారు.గత ప్రభుత్వంలో రూ.200కోట్లతో నియోజకవర్గంలో కల్వర్టులు, చెక్ డ్యాములు,తూములు నిర్మించి సాగునీరు అందించాం. రూ.200కోట్లతో గ్రామాల్లో సిసి రోడ్లు, లింక్ రోడ్లు వేసాం. గ్రామాల్లో 28వేల ఎల్ఈడి లైట్లు ఏర్పాటుచేసాం.పొదలకూరు,వెంకటాచలం, కోడూరులో అత్యాధునిక వసతులతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాం. టిడిపి హయాంలో ప్రారంభించిన అన్న క్యాంటిన్లను కోర్టు దొంగ మూసేసాడు. రూ.5 కోట్లతో నిర్మించిన ఎన్టీఆర్ సుజల మెగా వాటర్ ప్లాంట్‌ను కోర్టు దొంగ మూసేసాడు. ముత్తుకూరు మండలంలో మత్స్యకారేతర ప్యాకేజి మంజూరు చేసాం. ఒక్కో కుటుంబానికి రూ.43వేల రూపాయలు అందించాం. కోర్టు దొంగ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసి ఆ ప్యాకేజ్ ని అడ్డుకున్నాడు. నాలుగేళ్ల తరువాత ప్యాకేజ్‌లో కోత పెట్టి రూ.25 వేలే ఇస్తాం అంటున్నారు.

## దళితుల భూమిని కబ్జాచేసిన కోర్టుదొంగ

ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే వావిలేటిపాడులో 4.70 ఎకరాల భూమిని కబ్జా చేసారు. ఆనాడు సోమిరెడ్డి గారు దళితుల పక్షాన నిలబడి వారి భూములు వెనక్కి ఇప్పించారు. అక్కడే ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల ప్లాట్లను కూడా కోర్టుదొంగ కొట్టేసాడు. ఆ కేసు కోర్టు లో ఉంది. 2014ఎన్నికల్లో కల్తీ మద్యం పంచి అమాయకుల ప్రాణాలు తీసాడు.ఈ కేసులో నిందితుడుగా ఉన్న కృష్ణస్వామి జైల్లోనే చనిపోయాడు. కోర్టు దొంగ మహా కంత్రీ సోమిరెడ్డి గారికి వెయ్యి కోట్ల అస్తి ఉన్న ట్టు దొంగ డ్యాకుమెంట్లు తయారు చేయించాడు. ఆ కేసులో శిక్ష తప్పదని ఏకంగా కోర్టులోనే దొంగతనం చేసాడు. 8కేసుల్లో నిందితుడికి అధికారం ఇస్తే చెలరేగిపోయాడు.కోర్టు దొంగ అక్రమ గ్రావెల్ మైనింగ్ దెబ్బకి కొండలు, గుట్టలు, ప్రభుత్వ భూములు, దళి తుల భూములు అన్ని సర్వనాశనం అయ్యాయి.

## ఎంపి పేరుతో గ్రావెల్ కొట్టేశాడు!

కోర్టు దొంగ సొంత పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి తెలియకుండానే ఆయన పేరు మీద గ్రావెల్ కొట్టేసాడు. ఏకంగా ఎంపీ పైనే కేసు పెట్టేలా చేసాడు ఈ కోర్టు దొంగ. విరువూరు రీచ్ నుండి కర్ణాటక, తమిళనాడు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. కోర్టు దొంగ ఏపీ జెన్ కో ప్రాజెక్టులో నుంచి వచ్చే బూడిదను కూడా వదలడం లేదు. బూడిదకూడా అమ్ముకుంటున్నాడు. కరోనా ని కూడా క్యాష్‌చేసుకున్నాడు కోర్టుదొంగ. వ్యాపారులు, పారిశ్రామికవేత్తల దగ్గర డబ్బులు వసూలు చేసి మింగేసాడు. కోర్టు దొంగ ప్రైవేట్ టోల్‌గేట్లు తెరిచాడు. పంటపాళెం, కృష్ణపట్నం పోర్టు దగ్గర టోల్‌గేట్లు పెట్టి కంటైనర్లు, లారీలు, ట్యాంకర్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాడు. వెంకటాచలం మండలం కాకుటూరులో హైవేపక్కన ఉన్న రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను తమబినామీల పేర్లతో రికార్డుల్లోకి ఎక్కించేశారు. చిల్లకూరు మండలంలోనూ భారీ కుంభకోణానికి పాల్పడ్డారు. కోర్టు దొంగ భూదందాల కారణంగా ఆయన అను చరులు ఐదుగురు జైలుకెళ్లగా ఇద్దరు తహసీల్దార్లపై సస్పెన్షన్ వేటు పడింది.

## కాల్వల పనులు చేయకుండానే 43కోట్లు స్వాహా!

కనుపూరు కాలువ పరిధిలో చేయని పనులను చేసినట్టుగా చూపి రూ.43 కోట్లు కుంభకోణానికి పాల్పడ్డాడు. ఇలా సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులను పనులు చేయకుండానే చేసినట్టు రికార్డుల్లో నమోదు చేసి స్వాహా చేశారు. వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్న కోర్టు దొంగ రైతులకు తీరని ద్రోహం చేసాడు. ధాన్యం కొలతల్లో గోల్ మాల్ చేసాడు. పుట్టికి రూ.5 వేలు నష్ట పోయారు. సర్వేపల్లిలో ఎవరు లే అవుట్ వెయ్యాలన్నా ఎకరాకు రూ.10 లక్షలు కోర్టు దొంగకి చెల్లించాలి. ఇలా సంపాదించిన డబ్బుతో జగన్ ప్యాలస్ కి ధీటుగా నెల్లూరులో రాయల్ ప్యాలస్ కట్టాడు. కొంత మంది దీనిని కరోనా ప్యాలస్ అని కూడా పిలుస్తు న్నారు అంట. కోర్టు దొంగ నాలుగేళ్ల సంపాదన ఎంతో తెలుసా? రూ.3 వేల కోట్లు. నెల్లూరు జిల్లాలో సీబీఐ విచారణ ఎదుర్కుంటున్న నాయకుడిగా కోర్టు దొంగ హిస్టరీలో మిగిలిపోతాడు. దళితుడు ఉదయ గిరి నారాయణను పోలీస్ స్టేషన్‌లో కొట్టి చంపేశారు. మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించకుండా దహ నం చేయించారు. సోమిరెడ్డి జాతీయ ఎస్సి కమిషన్‌కి ఫిర్యాదు చేసి పోరాడిన తరువాత ఆ కుటుంబానికి న్యాయం జరిగింది.

## అవినీతి సొమ్ము కక్కిస్తాం!

పక్క పార్టీ మీటింగ్ జరిగే చోట ఫ్లెక్సీలు పెట్టే చీప్ మెంటాలిటీ ఈ కోర్టు దొంగది. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత నీ ఫ్లెక్సీలు అన్ని జైలు ముందే రాసి పెట్టుకో. మూడు వేల కోట్ల రూపాయలు కక్కిస్తా. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఎవరినీ వదిలి పెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. పసుపు జెండాని మోస్తున్న వారిని గుండెల్లో పెట్టుకుంటా. నా పై 20 కేసులు పెట్టా తగ్గలేదు. ఎక్కువ కేసులు ఉన్న కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. జేసీ ప్రభాకర్ రెడ్డి గారి పై 67 కేసులు ఉన్నాయి. అయినా తగ్గేదేలేదు అంటున్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం, ప్రజల కోసం పోరాడదాం.

# ఉప్పుభూముల రైతులకు పరిహారం విషయంలో ప్రభుత్వానికి లేఖరాస్తాం



సర్వేపల్లి నియోజకవర్గం కృష్ణపట్నంకు చెందిన ఉప్పు భూముల రైతులు, రైతు కూలీలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పోర్టు రాకముందు గోపాలపురం గ్రామంలో 678 ఎకరరాలు ఉప్పు భూమి తరతరాలుగా సాగులో ఉంది. ఉప్పు భూములపై ఆధారపడి కృష్ణపట్నం, గోపాలపురం, పాదర్తిపాళెం, బేసిన్, ముత్తకూరుతో పాటు మరి కొన్ని గ్రామాల రైతులు, కూలీలు జీవనం సాగిస్తున్నాం. కృష్ణపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా భూములు సేకరించారు. దీనికి గాను ఉప్పు భూములకు పరిహారంగా ఎకరాకు రూ.15 లక్షల చొప్పున చెల్లించాలని 2015లో టిడిపి ప్రభుత్వం జిఓ కూడా విడుదల చేసింది. పరిహారం కోసం ప్రభుత్వానికి, కలెక్టర్‌కు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక ఉప్పుభూముల రైతులకు 2015 జిఓ ప్రకారం పరిహారం చెల్లించండి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

భారీ ప్రాజెక్టులు, పరిశ్రమలు, పోర్టులు నిర్మాణం సమయంలో నిర్వాసితులకు పరిహారం అందించడం ప్రభుత్వాల బాధ్యత. గత ప్రభుత్వంలో జిఓ ఇచ్చినా ఇంతవరకు పరిహారం చెల్లించకపోవడం దురదృష్టకరం. ఉప్పుభూముల రైతులకు పరిహారం విషయంలో ప్రభుత్వానికి లేఖరాస్తాం. ఈ ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే టిడిపి ప్రభుత్వం ఉప్పుభూముల రైతులకు వడ్డీతో సహా పరిహారం చెల్లిస్తుంది.

## మత్స్యకారులు

సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మత్స్యకారులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కృష్ణపట్నం పోర్టు నిర్వాసితులైన మత్స్యకారులకు మినీ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలి. ముత్తు కూరులో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలి. యువకులకు మినీ క్రికెట్‌స్టేడియం ఏర్పాటుచేయాలి. కృష్ణపట్నం పోర్టు నిర్వాసిత గ్రామాలకు టీడీపీ ప్రభుత్వంలో శ్మశాన వాటికకు స్థలం కేటాయించారు, రహదారి సౌకర్యం కల్పించాలి. టీడీపీ ప్రభుత్వంలో చేపల మార్కెట్,మినీ క్రికెట్ స్టేడియం, ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేసి, నిధులు కూడా కేటాయించారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనుల్లో పురోగతి లేదు.టీడీపీవచ్చిన వెంటనే పనులను పూర్తి చేయాలి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

నిర్వాసిత మత్స్యకారుల విషయంలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం. మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వం బాధ్యత.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే మినీ ఫిషింగ్ హార్బర్, చేపలమార్కెట్, యువ కులకు మినీ స్టేడియం నిర్మిస్తాం.శ్మశాన వాటికకు రహదారి సౌకర్యం కల్పిస్తాం.

## కుమ్మరమిట్ట గ్రామస్తులు

సర్వేపల్లి నియోజకవర్గంకుమ్మరమిట్టగ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.బీసీల అభివృద్ధిని ఈ సీఎం పూర్తిగా మర్చిపోయారు.చదువుతో సంబంధం లేని ఉద్యోగాలు చేయాల్సి దుస్థితి నెలకొంది. నిత్య వసర సరకుల ధరలుపెంచి,ప్రజల ఆదాయాన్ని దోచుకుంటున్నాడు.బీసీ హాస్టళ్లు పూర్తిగా నిర్వీర్యంఅయ్యాయి. బీసీల సంక్షేమానికి సబ్సిడీలు, రైతులకు ఇచ్చే రాయితీలు తొలగించారు. ఈ ప్రభుత్వం బీసీలను నాశనం చేసింది. టీడీపీ అధికారంలోకి రాగానే బిసిల సమస్యలు పరిష్కరించాలి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

బిసిల ఓట్లతో గద్దెనెక్కి అధికారంలోకి వచ్చాక తీవ్రంగా మోసగించిన బిసి ద్రోహి జగన్.గత నాలుగేళ్లలో బీసీలకు చెందాల్సిన రూ.75,760 కోట్లను జగన్ దారి మళ్లించారు. ప్రతియేటా జాబ్ కేలండర్ విడుదల చేసి, 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట ఇచ్చి, మడమ తిప్పాడు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించిన బిసిలపై దాడులు చేయడం, హతమార్చడం నిత్యకృత్యంగా మారింది. ఈ ప్రభుత్వం 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టించి వేధించింది. టిడిపి అధికారంలోకి రాగానే బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం. యువగళం నిధి పేరిట నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.3వేల భృతి చెల్లిస్తాం. పన్నుల విధానాన్ని ప్రక్షాళన చేసి నిత్యవసర సరుకుల ధరలు తగ్గిస్తాం. బిసిలపై జగన్ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేస్తాం.

## మల్లూరు గ్రామస్తులు

సర్వేపల్లి నియోజకవర్గంమల్లూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలోని గుడులకు చెందిన 7 దొరువులు వైసీపీ నేతలు ఆక్రమించడంతో విస్తీర్ణం తగ్గిపోయింది. కొన్ని దొరువులపై షెడ్లు, రూములను నిర్మించి సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. విస్తీర్ణం ప్రకారం దొరువులను కొలిచి, దేవాలయాలకు కేటాయించాలి. టీడీపీకి చెందిన వారికి సంక్షేమ పథకాలు అందించడం లేదు. పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మించుకున్న వారికి బిల్లులు ఇవ్వడం లేదు. ఉపాధి హామీ మస్టర్లలో టీడీపీకి చెందిన వారికి వేయడం లేదు.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

వైసీపీ అధికారంలోకి వచ్చాక దేవుడి భూములకు కూడా రక్షణ లేకుండా పోయింది. వేలాది ఎకరాల దేవుడి మాన్యం భూములను వైసిపినేతలు ఆక్రమించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆక్రమణలకు గురై న భూములను స్వాధీనం చేసుకుని తిరిగి అలయా లకు అప్పగిస్తాం. పేదలు నిర్మించుకున్న ఇళ్లకు పెం డింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం. పార్టీలకు అతీతంగా ఉపాధి హామీ పథకంలో పేదలందరికీ అవకాశం కల్పిస్తాం.



## వీరశైవ జంగమ సామాజికవర్గీయులు

సర్వేపల్లి నియోజకవర్గం జంగాల కండ్రికకు చెందిన వీరశైవ జంగమ సామాజికవర్గీయులు యువ నేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మేము వ్యవసాయం, పూల వ్యాపారం చేస్తూ కుటుం బాలను పోషించు కుంటున్నాం.ప్రస్తుతం వ్యవసాయం అనుకూలంగా లేక ఎక్కువమంది పూల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నాం.పూలు పండించే రైతులకు ప్రభుత్వం కొంత భూమిని కేటాయిస్తే ఆర్థికంగా నిల దొక్కుకుంటాం. పూలను విక్రయించడానికి నెల్లూరు పూల మార్కెట్లో మాకు కొంత స్థలం కేటాయించాలి. శైవ ఆలయాల కమిటీల్లో వీరశైవజంగ కులస్తులకు అవకాశం కల్పించాలి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల బిసిలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారు. టిడిపి అధికారంలోకి రాగానే వీరశైవ జంగాలకు నెల్లూరు పూలమార్కెట్‌లో స్థలం కేటాయిస్తాం.వీరశైవ జంగమ కులస్తులు చిరువ్యాపారాలు చేసుకోవడానికి బిసి కార్పొరేషన్ ద్వారాసబ్సిడీ రుణాలు అందజేస్తాం. వీరశైవ జంగమ కులస్తులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో శివాలయ కమిటీల్లో అవకాశం కల్పిస్తాం.

## వరిగొండ గ్రామస్తులు

సర్వేపల్లి నియోజకవర్గంవరిగొండ గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రేషన్ సరుకుల సరఫరా విధానం సరిగా లేదు. రేషన్ వాహనం ఎప్పుడో వస్తోందో తెలియని పరిస్థితి నెలకొంది.రేషన్ వాహనాలకోసం పనులు మానుకొని ఇళ్లవద్ద ఉండాల్సి వస్తోంది.మాకు ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు పుస్తకాల్లో రాసుకున్నారు, స్థలం ఎక్కడుందో చెప్పడం లేదు.అదికారులను అడిగితే డబ్బులు కడితే ఇల్లు నిర్మించి ఇస్తామంటున్నారు. పశుపోషణకు నిర్మించుకున్న మినీగోకులాల బిల్లులు చెల్లించడం లేదు.గత ప్రభుత్వంలో ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లు నిర్మించుకున్న వారికి బిల్లులు నిలిపేశారు..అధికారులను అడిగితే మాకు సంబంధం లేదని అంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

కేవలం కమీషన్ల కోసం రేషన్ వాహనాల వ్యవస్థను ప్రవేశపెట్టారు. రేషన్ వాహనాల పేరుతో వైసిపి పెద్దలు రూ.700కోట్లు కొట్టేశారు.టిడిపి అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీ విధానాన్ని సమీక్షించి, ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. రాజకీయ కారణాలతో పేదలకు ఇళ్ల బిల్లులు నిలిపివేయడం దుర్మార్గం.టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా అంతకుముందు మంజూరైన 2లక్షల ఇందిరమ్మ గృహాలకు అదనంగా ఆర్థికసాయం అందించి ఇళ్లు పూర్తిచేసుకునేలా చర్యలు తీసుకున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలఇళ్లకు సంబంధించి పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం.

# ఎవరు పెత్తందారు?

రాష్ట్రంలో రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరగనున్న పోరాటమని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇటీవల తరచుగా వ్యాఖ్యానిస్తున్నారు. తద్వారా తానే పేదలకు ప్రతినిధినని చెప్పుకోజూస్తున్నారు. రానున్న కీలక ఎన్నికల్లో పేదల పక్షపాతిగా తనను ఒక వైపు... వారికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలను ఒకవైపు చూపించి, పేదల ఓట్లు పొందాలని జగన్‌రెడ్డి కుయుక్తి. ఈ సందర్భంగా.. అసలు పెత్తందారు అంటే ఎవరు,జగన్ పేదల పక్షమా.. తాను చెప్పచూస్తున్న పేదలకు వ్యతిరేకమైన ఫక్తు పెత్తం దారీయా అన్న విషయాన్ని పలువురు సామాజిక, రాజకీయవేత్తలు విశ్లేషిస్తున్నారు.

పెత్తందారీతనమనేది ఒక సముదాయానికి లేక సమాజానికి చెందిన మానవ, సామాజిక, ఆర్థిక వనరుల వినియోగాన్ని నిర్దేశించే ఒక ఏకవ్యక్తి వ్యవస్థ. ఆదిమ మానవయుగం నుంచి నేటి ఆధునిక మానవుని వరకు ఈ వనరుల నిర్వహణ, వి నియోగ ప్రక్రియలో జరిగిన పరిణామంలో ఆవిర్భవించిన ఒకదశ ఈ పెత్తందారీ వ్యవస్థ. ఈ పరిణామ క్రమంలో ఈ వ్యవస్థ కొన్ని నిర్దిష్ట లక్షణాలను సంతరించుకొని అది ఒక మానసికతలా రూపొందింది.

ఈ పెత్తందారీ వ్యవస్థ, మానసికతల ప్రధాన లక్ష్యందోపిడీ.. దానికిమార్గం ఏకస్వామ్యం. స్వార్థ స్వీయ ప్రయోజనాలకోసం అన్నిరకాల వనరుల ను దోచుకో డమే ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశం. ఆదిమ మానవయుగంలో అటవీ రాజ్యం చెల్లుబాటులో ఉండేది. బలవంతమైన జంతువు బలహీనమైన వాటిని భక్షించినట్లు బలమైన మనిషి బలహీనులకు నాయకత్వం వహించేవాడు. కాలక్రమంలో సహజ వనరుల విలువ ప్రయోజకత్వం తెలిశాక వాటిని స్వార్థంకోసం వాడుకోవడానికి పెత్తందారులు పుట్టుకొచ్చారు. బహుకాలం చలామణి అయిన ఫ్యూడల్ వ్యవస్థ రూపురేఖలు ఈ పెత్తందారీ మానసికతకు ప్రతిబింబాలు. మొదట్లో భూమి ప్రధానమైన వనరుగా చలామణి అయినంతకాలం అధిక భూమి కలవారు ఇతరుల పైన పెత్తనం చలాయించేవారు.

కాలానుగుణంగా ఈ పెత్తందారుల దురాగతాలు పెరిగిపోతూ వచ్చాయి.దోపిడీ,దౌర్జన్యం, దమననీతి, దండోపాయం, దయారాహిత్యం, దాష్టీకం హద్దులు మీరి సాటి మానవులమీద పెత్తనం చలాయిస్తూ వివిధ పరిధుల మేరకు ఇష్టారాజ్యాలు ఏర్పడి, ఈ పెత్తందారీతనమనేది సహజన్యాయసూత్రాలకు విరుద్ధంగా దీర్ఘకాలం చలామణి అయ్యింది.

మధ్యయుగా నంతరం (మెడీవల్ పీరియడ్) జరిగిన పరిణామాల్లో వ్యక్తిస్వేచ్ఛ, స్వతంత్రత, సమానత్వాలకోసం వివిధ స్థాయిల్లో పోరాటాలు జరిగి ఒక కొత్తఆలోచనా విధా నం పురుడుపోసుకుంది. తరువాత పారిశ్రామిక యుగం ప్రారంభమైన పిదప సంభవించిన శాస్త్ర, సాంకేతిక, విద్యారంగాల విస్తరణతో ఈ స్వేచ్ఛా, సమానాకాంక్షలు మరింత ఊపిరి పోసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత పటిష్టతకు దారితీసింది. చట్టపరమైన పాలన, దోపిడీ నివారణ, అసమానత్వాల నిర్మూలన ప్రజాస్వామ్యం ప్రధానలక్షణం.

అటవీ న్యాయసూత్రాలతో మొదలై పెత్తందారీ వ్యవస్థనుదాటి నేటి ఆధునిక ప్రజాస్వామ్యంలోకి మానవుడు ప్రవేశించినా... దోపిడీ, దౌర్జన్యాల మానసికతతో కూడిన పెత్తందారీవాసనలు ఇంకా పూర్తిగా సమసిపోలేదు. భూవనరులే ప్రధానంగా పెత్తందారీ వ్యవస్థ చాలాకాలం కొనసాగినా నేటి ప్రజాస్వామ్యంలో ఈ మానసికత పలు ఇతర రూపాల్లో కొనసాగుతోంది. పరిశ్రమలు, పెట్టుబడులు, సాంకేతికత, నిర్వహణ సామర్థ్యాల ఆధారంగా నడుస్తున్న నేటి ఆర్థిక వ్యవస్థలో ఈ పెత్తందారీ తనం సమకాలీనతను సంతరించుకొని కొనసాగుతోంది.

తరచుగా వార్తల్లో నిలుస్తున్న ఇసుక దోపిడీ, మైనింగ్ దోపిడీ, భూకబ్జాలు, పాలకుల అవినీతి విశృంఖలత, నేరాలు, ఘోరాలు, ప్రతిపక్షాలపై దాడులు, ప్రశ్నించిన ప్రజలపై దమననీతి, చట్టాలు, రాజ్యాంగ ఉల్లంఘన,దళిత, బలహీ నవర్గాలు, మైనారిటీలపై దాడులు, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, పేదల పేరుతో జరుగుతున్న మోసాలు... ఆధునిక ప్రజాస్వామ్యంలో పెత్తందారీ మానసికతకు నిదర్శనాలు.

మరి తరచుగా పేదలు, పెత్తందారుల గురించి మాట్లాడే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఏ కోవలోకి వస్తారు? ముఖ్యమంత్రిగా ఆయన వ్యవహారశైలి మేరకు జగన్ పేదల పక్షపాతా? వారిని భక్షించే పెత్తందారా?

**సమాధానం తదుపరి సంచికలో...!**

# రొయ్యల చెరువులో వైసీపీ నేతలు మందు కలిపారు!

- నా స్థలాన్ని కబ్జా చేసి, నా బైకు దొంగిలించారు
- మంత్రి అండతో నాపై పదేపదే దాడికి దిగుతున్నారు
- మంత్రి కాకాణి అనుచరుడి నుండి నాకు ప్రాణహానిఉంది
- యువనేత లోకేష్ ఎదుట ఓ మైనారిటీ సోదరుడి ఆవేదన



గత పంచాయితీ ఎన్నికల్లో టిడిపి మద్దతుతో సర్పంచ్‌గా పోటీచేశానన్న కక్షతో మంత్రి కాకాణి అనుచరులు తనను పదేపదే వేధింపులకు గురిచేస్తున్నారని తాళ్లపూడికి చెందిన ఖాదర్ బాషా ఆవేదన వ్యక్తంచేశాడు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఖాదర్ బాషా యువనేత లోకేష్ ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నాడు. నేను ఆర్టీసీ డ్రైవర్ గా రిటైర్డ్ అయ్యాను. గత పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేశాను. అప్పటి నుండి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరులు నన్ను వేధిస్తున్నారు. నా ద్విచక్ర వాహనం దొంగిలించారు. తాళ్లపూడి మెయిన్ సెంటర్లో ఉన్న 60ల60 అడుగుల స్థలాన్ని కబ్జా చేశారు. నాకున్న రొయ్యల చెరువులో మందులు కలిపి రొయ్యలు చనిపోయేలా చేశారు. దీనిపై ముత్తుకూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నా మీద ఒకటి తర్వాత ఒకటి తప్పుడు కేసులు పెడుతున్నారు. మంత్రి కాకాణి అనుచరుడు తిక్కవరపు శివకుమార్ రెడ్డి నుండి నాకు ప్రాణహాని ఉంది. టీడీపీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు కట్ చేస్తున్నారు, అడిగితే దాడులకు దిగుతున్నారని వాపోయాడు.

## నారా లోకేష్ స్పందిస్తూ..

రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నేతృత్వాన రాక్షసపాలన సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ ప్రత్యర్థుల ఆర్థికమూలాలను దెబ్బగొడుతూ ఫ్యాక్షన్ సంస్కృతికి తెరలేపారు. మైనారిటీ సోదరులపై దాడులు, హత్యలకు తెగబడుతున్నారు. నర్సరావుపేటలో మసీదు ఆస్తుల రక్షణకోసం పోరాడిన ఇబ్రహీంను నడిరోడ్డుపై నరికి చంపారు. ముస్లిం మైనారిటీలకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుంది. టిడిపి అధికారంలోకి రాగానే మైనారిటీ సోదరులను వేధించిన వైసిపి ముష్కరులపై ఉక్కుపాదం మోపుతాం, ధైర్యంగా ఉండండి, మీ వెనుక 70లక్షలమంది తెలుగుదేశం పార్టీ సైన్యం ఉందని భరోసా ఇచ్చారు.

## బ్రహ్మదేవం గ్రామస్తులు

సర్వేపల్లి నియోజకవర్గంబ్రహ్మదేవం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో 8వేల జనాభా ఉన్నారు. సమీపంలో పిడతపోలూరు, వల్లూరు, పొట్టెంపోడు గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలన్నింటిలో కలిపి 20 వేల వరకూ జనాభా ఉంది.సమీపంలో థర్మల్ పవర్స్టేషన్, కృష్ణపట్నం పోర్టువల్ల మా గ్రామాల్లో నీరు కలుషితమై అనారోగ్యం పాలవుతున్నాం. థర్మల్ పవర్ నుండి వచ్చే బూడిద, పోర్టు నుండి వచ్చే కాలుష్యం వల్ల క్షయ, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయి. నీరు కలుషితమై పంటలు సరిగా పండటం లేదు.టిడిపి హయాంలో ప్రారంభించిన భూగర్భ డ్రెనేజీ పనులను వైసిపి ప్రభుత్వం వచ్చాక నిలిపివేసింది.ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువత ఇబ్బందులు పడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

## నారా లోకేష్ మాట్లాడుతూ...

పరిశ్రమలు స్థాపించినపుడు ఆ ప్రాంతంలో నివసించే ప్రజల సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.ఇక్కడ ప్రజలు తెలుసుకున్నాకే గత ప్రభుత్వ హయాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజికిశ్రీకారం చుట్టాం. టిడిపి అధికారంలోకి వచ్చాక పటిష్టమైన కాలుష్య నివారణ చర్యలు చేపట్టి, నీటివనరులు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం.కొత్తగా పరిశ్రమలు స్థాపించి యువతకుపెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తాం. ఉద్యోగాలు వచ్చేవరకు నిరుద్యోగ యువతకు నెలకు 3వేల చొప్పున యువగళం నిధిని అందజేస్తాం.



















# అధిక ధరలతో జనజీవనం అస్తవ్యస్తం !

తీవ్రమైన ధరాఘాతంతో ప్రజలు విల విల విల్లాడుతున్నారు. పెరిగిన కాయకూరల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు భగ్గు మంటున్నాయి. ఏం కొనేటట్లు లేదు,తినేటట్లు లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.అధిక ధరలు, ప్రభుత్వం వేసిన సకల పన్నులు ప్రజలకు పెను భారంగా పరిణమించి వారి జీవితాల్లో గాడాంధ కారం అలుముకొన్నది.భాధ్యత లేని జగన్ రెడ్డి ఏలుబడిలో పెరుగుతున్నధరల దాటికి,పన్నుల బాదుడుకు ప్రజల జీవితాలు గిడస బారాయి. జగన్ రెడ్డికి జనం భాధలు పట్టడం లేదు.ధరల మంటల్లో బడుగుల బతుకులు కాలిపోతున్నాయి. పది రోజుల వ్యవధిలోనే కాయకూరల రెట్టింపయ్యాయి. ఈ విధమైన ధరలు ఎప్పుడన్నా విన్నామా? మొన్నటివరకూ రూ.100కు నాలుగైదు రోజులకు సరిపడా కాయగూరలు వచ్చేవని, కానీ ఇప్పుడు పందకు ఒక రకం కూడా కొనుగోలు చేసే పరిస్తితి లేదంటున్నారు. అన్ని కాయకూరల ధరలు, ఆకు కూరల భగ్గుమంటున్నాయి. బహిరంగ మార్కెట్‌లో బియ్యం, కందిపప్పు, పాలు వంటి అనేక నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతూ సామాన్య,మధ్య తరగతి వంటింటి బడ్జెట్లను తల్లకిందులు చేశాయి. 10 రోజుల క్రితం వరకూ కిలో రూ.20,నుండి రూ.30 ఉన్న కాయకూరల ధరలు మూడు, నాలుగు రెట్లకుపైగా పెరిగాయి. 20 రోజుల క్రితం వరకు కిలో రూ.20 వున్న టమాటా ధర భారీగా పెరిగింది. నాణ్యతను బట్టి కిలో రూ.90-120 మధ్య అమ్ముతున్నారు. కిలో రూ-30 వున్న వంకాయ ధర రూ.70కి పెరిగింది. బీర రూ.80, దొండ రూ.40, బెండ రూ-60, క్యారెట్ రూ.100, బీట్‌రూట్ రూ.40 కీర దోశ రూ.100, చిక్కుడు రూ.100,చెమ దుంపలు రూ 50 ,క్యాప్సికమ్ రూ 100 ,పచ్చి మిర్చి ఏకంగా రూ 120కి చేరింది.అల్లం రూ 300, బంగాళా దుంపలు రూ 30 ఈ విధంగా కూరగాయల ధరలు పెరిగి సామాన్య,మధ్యతరగతి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఉల్లిపాయల ధరఒక్కటే చౌకగా ఉన్నది. కిలో ఉల్లిపాయల ధర రూ.20గా పలుకుతుంది. దీంతో పేద, అట్టడుగు వర్గాల ప్రజలు కాయకూరలు కొనలేక ఉల్లిపాయలు కొనుగోలు చేస్తున్నారు. కాయకూరల ధరలు ఇప్పట్లో తగ్గే అవకాశం కనపడటం లేదు. మరింత పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ వర్గాలు చెబుతుండడం సామాన్యులను కలవరానికి గురిచేస్తోంది. రెండు నెలల క్రితం వరకు కిలోకి రూపాయి కూడా ధర లేక టమాటో రైతులు రోడ్లమీద,పొలాల్లో పంటను వదిలేసిన దీనావస్థని చూసాము. కిందటి నెలలో కిలో రూ 20 కి అమ్మడైన టమాటా ఇప్పుడు రూ 120కి పెరిగి వినియోదారులను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను గమనిస్తే ఖరీఫ్ లో కూడా కూరగాయలు పంటలు దిగుబడి పెరుగుతుందని ఆశించడం అత్యాసే అవుతుంది. అంతే కాదు రైతు ఏ పంట పండించాలన్న ముందు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లభిస్తుంది అంటే ఆ రైతు ఆ పంటని విరివిగా పండిస్తాడు. కూరకాయలు, నిత్యావసర వస్తువులే కాదు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ప్రజలను పిప్పి చేస్తున్నాయి. పెరగడమే తప్ప దిగిరాని పరిస్థితి. ఇళ్ల అద్దెలు,ఒక ప్రామాణికం లేకుండా ఆస్తి పన్ను, ఇంటి పన్ను, చెత్త పన్ను,కుళాయి పన్ను, మరుగుదొడ్డి పన్ను, ఓటీఎస్ పన్ను, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్తు ఛార్జీలు, పెట్రోలు, డీజీలుపై వ్యాట్ పెంచి నాలుగేళ్లలో




రూ రెండు లక్షల
కోట్ల భారం ప్రజలపై మోపారు. జగన్ పాలనలో సమస్త ధరలు పెరిగి ప్రజలకు కడకండ్లే మిగిలాయి. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజల ఆదాయాలు లేకపోవడంతో కుటుంబ పోషణ కోసమే ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ఉన్న అరకొర ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. జాతీయ సగటు కన్నాఏపీ లోనే నిరుద్యోగ రేటు అధికం. పట్టణాలతో పాటు, గ్రామాల్లో కూడా పనులు లేక ఈసురోమంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజు,రోజుకి తగ్గుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ప్రజల పై ఇష్టాను సారం భారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నాయి. అధికారంలోకి వస్తే ధరలు తగ్గించేందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని తుంగ లో తొక్కారు. ధరలు పెరిగి ప్రజలు ఆహాకారాలు చేస్తున్నా పెరిగిన దరలపై ముఖ్యమంత్రి జగన్ ధరల పెరుగుదలపై సమీక్షించి ఎరుగరు.ఎంత సేపు ఉత్తిత్తి బటన్ నొక్కడం, ఏ కార్యక్రమం ద్వారా ప్రజలను మాయ చేసి రాజకీయ లబ్ది పొందాలన్న ద్యాశ తప్ప ధరల దాటికి కుదేలు అవుతున్న ప్రజలకు ఏం చేద్దామన్న ఆలోచన జగన్ రెడ్డికి రాదు. ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, ప్రజలు పాతాళంలోకి నెట్టబడ్డారు. పన్నులు మీద పన్నులు,చార్జీల మీద చార్జీలు పెంచి డబ్బులు గుంజుతూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పడం అంటే ఎవరి డబ్బుతో ఎవర్ని బాగు చేస్తున్నట్లు?సంక్షేమం పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్నది ఎంత? పన్నుల రూపంలో, చార్జీల రూపంలో, మద్యం ద్వారా గుంజుకొంటున్నది ఎంతో ప్రజలు కూడా అర్ధం చేసుకోవాలి. పప్పులు, నూనె గింజలు, కూరగాయల సాగు పెంపుపై ప్రభుత్వాలకు సరైన ప్రణాళిక లేకపోవడం వల్లనే వాటి ధరలు ఆకాశంలో విహరిస్తున్నాయి. నిత్యావసర ధరలు అంతే ఎగిసి పడుతున్నాయి. వాటిధరలు అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదు. దళారుల విజృంభణ, మార్కెట్ మాయాజాలం కూడా ఈ దుస్థితికి కారణం.వీటికి అడ్డుకట్ట వేయలేని ప్రభుత్వ వైఫల్యానికి ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు. ఆహారోత్పత్తుల్లో కూరగాయలే ప్రధానమైనవి. కూరగాయలను వినియోదారులు కొనబోతే కొరివి, రైతులు అమ్మబోతే అడవి చందంగా మార్కెట్ వికృతం, దళారుల దాష్టీకానికి దర్పణం పడుతుంది. కూరగాయల రైతులంటే ప్రభుత్వానికి చిన్నచూపు. సీజన్లతో నిమిత్తం లేకుండా కూరగాయల ధరలతో ప్రజలు విల, విలలాడిపోతున్నారు. కూరగాయల, నిత్యావసర వస్తువుల ధరలు ఎగిసి పడుతుంటే వాటి ధరలు అరికట్టడానికి ప్రభుత్వం మార్గాలు అన్వేషించడం లేదు. మేము అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి ప్రత్యేక రూ 3000 కోట్లతో నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన వారి పాలనలో ధరలు అంతకంతకు పెరిగి పోతున్నాయి తప్ప తగ్గించడానికి చేపట్టిన చర్యలు సూన్యం. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు నిత్యావసర వస్తువుల ధరల మంటల్లో కాలిపోతున్నాయి. అరకొర అదాయంతో నెట్టుకొస్తున్న ప్రజలు ధరల కారణంగా పౌష్టిక ఆహారానికి దురమవుతున్నారు. ఉపాది,ఉధ్యోగం లేక సగటు జీవి ఆదాయం కోల్పోయి జీవనం దుర్భరంగా మారింది. పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ధరలపై ముఖ్యమంత్రి జగన్ ఏనాడూ సమీక్షించి ఎరుగరు. ప్రజల దృష్టి మళ్లించి తన పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకొనేందుకు ఎప్పటి కప్పుడు కొత్త ఎత్తుగడలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. జనం కళ్ళకు గంతలు కట్టడం కోసమే ముఖ్యమంత్రి ఏదో చేస్తున్నట్లు కనపడాలి కాబట్టి కొయ్యగుర్రం పై కూర్చొని వూగుతున్నాడు తప్ప రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఒకటి వుందని ఎవరు అనుకోవడంలేదు, ఎంత సేపు రాజకీయ ఎత్తుగడలు తప్ప ప్రజల భాధలు,సమస్యలు పట్టడంలేదు జగన్ ప్రభుత్వానికి. సామాన్యులకు పెనుభారంగా పరిణమించిన ధరలను మానవత్యంతో వ్యవహరించి పన్నులు,ధరలు తగ్గించే ప్రయత్నం చేయాలి.లేకుంటే ధరల మంటల్లోజగన్ ప్రభుత్వం కాలిపోవడం ఖాయం.

## ఇంటి పట్టాలు అడిగితే అరెస్టు చేస్తారా?

**- వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై బండి పరశురాం మండిపాటు**

దళిత ద్రోహి అయిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై మా పోరాటం ఆగదని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బండి పరశురాం అన్నారు. 2017 సంవత్సరంలో అప్పటి మంత్రి పరిటాల సునిత దళితులకు పక్క గృహాలు అందించాలనే లక్ష్యంతో దాదాపు 270 ఇంటి పట్టాలు పంపిణీ చేశారని, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి టీడీపీ హయాంలో దళితులకు కేటాయించిన ఇంటి పట్టాలను రద్దు చేయడంతో పాటు అగ్రవర్ణాల కులస్తులకు, వైసీపీ కార్యకర్తలకు కేటాయించారని అన్నారు. పట్టాలు పంపిణీ విషయంలో ఇప్పటికే తమపై అనేక సార్లు కేసులు పెట్టి జైలుకు పంపించారని, అసలైన లబ్ధిదారులకు కాకుండా వైసీపీ కార్యకర్తలకు ఇంటిపట్టాలు పంపిణీ చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఎవరూ ఎన్ని అక్రమ కేసులు పెట్టి, అరెస్టు చేసినా దళితులకు పట్టాలు ఇచ్చే వరకు తాము పోరాటం చేస్తూనే ఉంటామని బండి పరశురాం స్పష్టం చేశారు.

# నిబద్ధతలేని వైసీపీ మేనిఫెస్టో



## పొంతనలేని జగన్ రెడ్డి మాటలు, చేతలు

నిరంతరం అసత్యాలమీద అసహజమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలంటే... ఆ విధంగా ప్రజల్ని భ్రమపెట్టాలనుకుంటే అది ఎంతోకాలం సాగదు. కాస్త వెనకా ముందూ అయినా వాస్తవాలు తమ నిజస్వరూపాన్ని నిరూపించుకుంటాయి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విషయంలో ఇదే జరిగింది.

మాటతప్పను.. మడమతిప్పను... ఆ విధంగా చెప్పింది చేస్తాను, చేసేదే చెప్తాను అని అవకాశం వచ్చినప్పుడల్లా ఊదరగొట్టే జగన్ రెడ్డి నిజస్వరూపం సాక్ష్యాధారాలతోసహా వెల్లడైంది. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇటీవల నాలుగు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తను బైబిల్‌గా చెప్పుకునే 'నవరత్నాల' వాస్తవ అమలును తెలుగుదేశం పార్టీ క్షుణ్ణంగా పరిశీలించి, విశ్లేషించి ఒకవాస్తవపత్రం రూపంలో ప్రజలముందు ఉంచింది. నవరత్నాల కింద జగన్‌రెడ్డి ఇచ్చిన మొత్తం 40 హామీల్లో 39హామీలు ఆయన చెప్పిన మేరకు అమలు చేయలేదని అంకెలతో స్పష్టం చేసింది. నవరత్నాల్లోని రైతుభరోసా, ఆరోగ్యశ్రీ, అమ్మఒడి కింద ఇచ్చిన 22హామీల్లో ఒక్కటికూడా జగన్‌రెడ్డి చెప్పిన మేరకు అమలు చేయని విషయాన్ని నిన్నటి చైతన్యరథం సంచికలో తెలియచేశాము. పింఛన్లు, ఫీజురీయింబర్స్ మెంట్, చేయూత/ఆసరాల కింద జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి అయిన తర్వాత వాటిఅమలులో వెల్లడైన ఆయన నైజాన్ని ఈరోజు అందిస్తున్నాం.

### పింఛన్ల పెంపు :

**హామీ** : పింఛన్ల అర్హత వయసు 65 సంవత్సరాల నుండి 60కి తగ్గిస్తాం

**అమలు** : టీడీపీ హయాంలోనే వయోపరిమితిని 62కి తగ్గించడం జరిగింది. జగన్ రెడ్డి వయోపరిమితి తగ్గించిన మేరకు సుమారు 10 లక్షల పెన్షన్లు కొత్తగా చేరాలి. కానీ ఆస్థాయిలో పెంచకపోగా, సుమారు 8.73 లక్షల పెన్షన్లు కోత పెట్టారు.

**హామీ** : పింఛన్లను రూ.3వేలకు పెంచుతాం

**అమలు** : టీడీపీ ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని నెలకు రూ.200 నుండి రూ.2000కు పెంచింది. తన పాదయాత్రలో మాటల గారడీతో దీన్ని రూ.3వేలకు పెంచుతానని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక నాలుగు దశలు అంటూ దగా చేశారు.

**హామీ** : దివ్యాంగులకు నెలకు రూ.3 వేల పింఛన్

**అమలు** : తెలుగుదేశం ప్రభుత్వమే రూ.3వేల పెన్షన్ అమలు చేసింది. జగన్ రెడ్డి వచ్చాక చేసిందేమీ లేకపోగా, కుటుంబానికి రెండు పెన్షన్లు మాత్రమే అంటూ అనధికారికంగా లబ్దిదారుల్ని కుదించి దగా చేశారు.

### ఫీజు రీయింబర్స్మెంట్ :

**హామీ** : పేదవారి చదువులకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తాం

**అమలు** : యూజీ నుంచి పీజీదాక పేదల చదువుకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక పేదలకు చదువు దూరం చేశారు. టీడీపీ హయాంలో 16 లక్షల మందికి అందే ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రస్తుతం 10 లక్షలకు కుదించారు. ఫీజును రూ.30-70వేలుగా నిర్ణయించి, రూ.30 వేలు ఇవ్వడం గగనమైంది. దీంతో కాలేజీల్లో మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాల నాణ్యత క్షీణించింది. పైగా 2021 నుండి మూడు విడతల ఫీజు రీయింబర్స్మెంట్‌ను విడుదల చేయలేదు.

**హామీ** : వసతి, భోజనాల కోసం ఏటా రూ.20వేల సహాయం

**అమలు** : అధికారంలోకి వచ్చాక రూ.10 వేలు, రూ.15వేలు, రూ.20 వేలుగా విభజించి విద్యార్థుల్ని మోసం చేశారు. గత నాలుగేళ్లుగా సగటున రూ.9వేలు సాయం మాత్రమే ఇచ్చారు. రూ.9వేలు ఎక్కడ.. హామీ ఇచ్చిన రూ.20వేలు ఎక్కడ?

### ఆసరా, చేయూత :

**ఈ రెండు హామీలు/పథకాలు వేరు అయినా నవరత్నాలని చెప్పుకోవటానికి ఈ రెండింటిని కలిపేసిన జగన్ రెడ్డి వీటి అమలులో కూడా అదే మోసపూరిత ధోరణిని అమలు చేశారు.**

**హామీ** : గత ఎన్నికల వరకు అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తాన్ని 4 దఫాలుగా నేరుగా వారి చేతికే అందిస్తాం

**అమలు** : మొండి బకాయిలు పెట్టేవారికి మాత్రమే ఎక్కువ ప్రయోజనం కలుగుతోంది. ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లించే బీసీ, ఎస్సీ, ఎస్టీ గ్రూపులకు ప్రయోజనం తక్కువ అందుతోంది.

**హామీ** : సున్నా వడ్డీ రుణాల విప్లవం తెచ్చి బ్యాంకులకు మేమే కడతాం

**అమలు** : తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు రూ.3 లక్షల రుణం వరకు సున్నా వడ్డీ రుణాలు అందించగా.. రూ.5 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక లక్షకు కుదించారు. నాలుగేళ్లలో రూ.4800 కోట్లకు పైగా వడ్డీ చెల్లించాల్సి ఉంటే.. రూ.1260 కోట్లు చెల్లించి మిగిలిన మొత్తం చెల్లించకుండా దగా చేశారు.

**హామీ** : వైఎస్సార్ చేయూత ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కలకు తోడుగా ఉంటాం. 45 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు మొదటి ఏడాది తరువాత దశలవారీగా రూ.75 వేలు అందిస్తాం

**అమలు** : పాదయాత్రలో 45-60 ఏళ్ల మహిళలకు నెలకు రూ.3 వేలు పింఛన్ ఇస్తామని నమ్మబలికి... అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పాడు. హామీ మేరకు ఐదేళ్లలో రూ.1.80 లక్షలు చొప్పున లబ్ధి చేకూరాల్సిన చోట రూ.75వేలకు కుదించి.. రూ.1.05 లక్షలు ఎగ్గొట్టారు.

**హామీ** : కార్పొరేషన్ వ్యవస్థను ప్రక్షాళించి పారదర్శక ప్రమాణాలను తీసుకొస్తాం

**అమలు** : కార్పొరేషన్లు అన్నింటిని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి వాటిని ప్రక్షాళించే అవసరం, అవకాశమే లేదు. కార్పొరేషన్లను ఏ మేరకు మార్చారో, ప్రక్షాళించారో ఇంతవరకు చెప్పే సాహసం చేయడం లేదు. నిధులు దారి మళ్లించి కార్పొరేషన్ వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత జగన్ రెడ్డిదే.

నవరత్నాల అమలులో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి లీలలను ప్రజలు అర్థం చేసుకోవాలని తెలుగుదేశం కోరుకుంటోంది. మొత్తం 40 హామీల్లో కేవలం మూడంటే మూడు మాత్రమే హామీ మేరకు అమలు చేసి... 93 శాతం హామీల్లో వైఫల్యం చెందారు. తను మాట్లాడే ప్రతి మాటకు... వేసే అడుగుకు నిబద్ధత, నైతికత ఉండదని చాటి చెప్పారు. తెలుగుదేశం పార్టీ వెల్లడించిన అంకెలు, ఆధారాలు నవరత్నాల అమలులో తన అబద్ధాల ముసుగుని తొలగించాయని ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గమనించి, అంగీకరించి... తానిచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని పదే పదే చెప్పినందుకు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది.

చైతన్యరథం

### ముప్పవరపు చౌదరి- లీలా రామకృష్ణ ప్రసాద్ ట్రస్టు వ్యవహారంలో

# జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు వర్ల ఫిర్యాదు

అమరావతి: ముప్పవరపు చౌదరి-లీలా రామకృష్ణ ప్రసాద్ ట్రస్టు వ్యవహారంలో భూములు దోచుకోవాలని చూస్తున్న వైకాపా నేతలపైనా, ట్రస్టు సభ్యుడైన శ్రీనివాసరావుపై అక్రమ కేసులు పెట్టిన పోలీసు అధికారులపైనా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య పిర్యాదు చేశారు. కొంత మంది పోలీసు అధికారుల చర్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని వర్ల పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను యథేచ్ఛగా కాలరాస్తున్నారని ఫిర్యాదులో వర్ల పేర్కొన్నారు. వైసీపీ నాయకులు కొంతమంది పోలీసు అధికారుల సహకారంతో ఎన్.ఆర్.ఐలకు చెందిన ట్రస్టు ఆస్తులను కాజేయాలని చూస్తున్నారు. పేదలకు సేవ చేయాలనే సదాశయంతో ముప్పవరపు లీలా రామకృష్ణప్రసాద్ 1999లో ట్రస్టు స్థాపించారు. ప్రస్తుతం రూ.100 కోట్ల విలువైన ముప్పవరపు చౌదరి- లీలా రామకృష్ణ ప్రసాద్ ట్రస్టు ఆస్తులను కొట్టేసేందుకు వైకాపా నాయకులు కుట్రపన్నారు. కానూరు, యనమలకుదురు, తాడిగడపలో ట్రస్టుకు



చెందిన 6 ఎకరాలను వైసీపీ నాయకులు దోచుకోవాలని చూస్తున్నారు. ట్రస్టు సభ్యుడైన కుదరవల్లి శ్రీనివాసరావుపై అధికారపార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేశారు. శ్రీనివాసరావును కోర్టు ఆవరణలోనే కిడ్నాప్ చేసేందుకు వైసీపీ నాయకులకు ఒక వర్గం పోలీసులు సహకరించారు. ఈ నేపథ్యంలో వైసీపీ నాయ కుల వేధింపులపై కుదరవల్లి శ్రీనివాసరావు హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్‌లో ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ నాయకుల వేధింపులకు భయపడిన శ్రీనివాసరావు తన లాయర్ సలహా మేరకు రాష్ట్రం విడిచి అమెరికా వెళ్లిపోవాల్సి వచ్చింది. వైసీపీ ఒత్తిడితో, ప్రోద్బలంతో వీసా రద్దు చేసి అరెస్టు చేసే అవకాశం ఉందని శ్రీనివాసరావు అమెరికా వెళ్లేందుకు అమెరికా కాన్సులేట్ కూడా సహాయం చేసింది. శ్రీనివాసరావు ఎక్కడున్నాడో చెప్పాలంటూ ఆయన కుమార్తెను కూడా పోలీసులు వేధించారు. శ్రీనివాసరావు రాష్ట్రంలోనే ఉంటూ ట్రస్టు వ్యవహారాలు చూసుకునేలా ఆయన ప్రాథమిక హక్కులు కాపాడేలా చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను వర్ల కోరారు. ట్రస్టు భూములు దోచుకోవాలని చూస్తున్న అధికారపార్టీ నేతల చర్యలపై, ఎన్.ఆర్.ఐలపై పెట్టిన అక్రమ కేసులపై సమగ్ర విచారణ చేయించాలన్నారు. శ్రీనివాసరావు ప్రాథమిక హక్కులకు భంగం కలి గించిన అధికారపార్టీ నేతలపై, వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషన్ జోక్యం చేసుకుని తీసుకునే సత్వర చర్యలు మాత్రమే పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షిస్తాయన్నారు.

# అమ్మఒడిని ఆంక్షలసుడిగా మార్చారు

- నాలుగేళ్లలో తల్లులకు రూ. 9,300 కోట్లు ఎగ్గొట్టారు
- 42.62 లక్షలమంది తల్లుల ఖాతాల్లో డబ్బులేస్తూ, 83.15 లక్షల విద్యార్థులకు న్యాయం చేశాననడం తప్పుడు లెక్కకాదా?
- అమ్మఒడి, మద్యపాన నిషేధం పేరుతో జగన్ చేసిన మోసాన్ని ప్రతి ఆడబిడ్డ నిలదీయాలి
- ఓట్లకోసం వచ్చినపుడు కాలర్ పట్టుకొని నిలదీయాలి

అమరావతి: తల్లులకు మేలు చేస్తున్నాను అంటూ జగన్ ఇటీవల నొక్కిన అమ్మఒడి బటన్ తాలూకా సొమ్ము ఇంకా తల్లుల ఖాతాలకు చేరలేదని టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు విమర్శించారు. అమ్మఒడి పథకాన్ని ఆంక్షల సుడిగుండంలోకి నెట్టిన జగన్, నాన్న బుడ్డితో ఇచ్చే దానికంటే పదిరెట్లు ఎక్కువ పేదలనుంచి కొట్టేస్తున్నారన్నారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడతూ.. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, ప్రభుత్వం పెడుతున్న ఖర్చు సహా అప్పుల లెక్కల్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రజల్ని మభ్యపెడుతున్నట్లుగానే, అమ్మఒడి పథకంలో కూడా తప్పుడు లెక్కలతో తల్లుల్ని వంచిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి మొట్టమొదటిసారి 2017, జూలై 8న గుంటూరులో జరిగిన వైసీపీ ప్లీనరీలో అమ్మఒడి గురించి ప్రస్తావించారు. ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి నెలకు రూ.1000 చొప్పున ఇస్తానని, సంవత్సరానికి ఇద్దరు పిల్లలకు రూ.24 వేలు ఇస్తానన్న జగన్ రెడ్డి ఇప్పుడు ఇస్తున్నది ఎంత? ఒక్క పిల్లాడికి సంవత్సరానికి రూ.15వేలు ఇస్తున్నారు. అధికారంలోకి వచ్చాక ప్రతిఏటా ఆ 15 వేలల్లో కూడా కోతపెట్టి, చివరకు 13 వేలు చేశారు. పాఠశాలల్లోని టాయ్‌లెట్లను శుభ్రపరచడానికే అమ్మఒడిలో కోత పెట్టామని నమ్మబలికారు. పిల్లలకు తొలుత ఇచ్చిన15 వేల రూపాయల్లో ఒక్కొక్కరి నుంచి 1000రూపాయలు వెనక్కు తీసుకుంటే, ఆ మొత్తం రూ.550కోట్లు అయ్యింది.



తరువాత 15 వేలను 13 వేలుచేసి అక్షరాలా 2,200 కోట్లు మిగుల్చుకున్నారన్నారు. ఏటా జనవరిలో ఇవ్వాల్సిన అమ్మఒడిని పాఠశాలలు తెరిచే సమయానికి ఇస్తూ మధ్యలో ఒక సంవత్సరం పూర్తిగా ఎగ్గొట్టారు. ఆ ఎగ్గొట్టిన మొత్తం రూ.6,600 కోట్లు. మొత్తంగా జగన్ అమ్మఒడి పథకంలో ఈ నాలుగేళ్లలో తల్లులకు, పిల్లలకు ఎగ్గొట్టిన సొమ్ము రూ.9,300కోట్లు. పిల్లల్ని, తల్లుల్ని మోసగించిన జగన్ విద్యార్థులకు మేనమామ... కంసమామా? ఈ విధంగా ప్రతి పథకంలో ప్రజల్ని వంచిస్తూ, వారికి దక్కాల్సిన సొమ్ముని దిగమింగుతున్నారని శ్యామ్ చంద్ర శేషు అన్నారు.

### 83.15 లక్షల విద్యార్థులకు న్యాయం చేశాననడం తప్పుడు లెక్కకాదా?

సాక్షి పత్రికలో ఇచ్చిన తప్పుడు ప్రకటనలు, ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో చెప్పిన ప్రకారం ఈ సంవత్సరం అమ్మఒడి కింద 42.62 లక్షల తల్లులకు ఇచ్చిన మొత్తం రూ.6,392.92 కోట్లు. దీనిలో భాగంగా 83.15 లక్షల విద్యార్థులకు లబ్ధి అని ప్రకటనల్లో చెప్పారు. ఇదేమి లెక్కో ముఖ్యమంత్రి, ఆయన భజన బృందమే సమాధానం చెప్పాలి. తల్లుల ఖాతాలో అమ్మఒడి డబ్బు వేస్తున్నానని చెప్పిన జగన్ లెక్క ప్రకారమే 42.62 లక్షల మంది ఉంటే, 83.15 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి ఎలా కలిగింది? జగన్ అమ్మఒడి ఇస్తున్నది విద్యార్థులకు కాదు కదా? ఇలా తప్పుడు లెక్కలతో ప్రజల్ని మరీ ముఖ్యంగా తల్లుల్ని ఎంతకాలం వంచిస్తారు? ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు చెబుతూ, వాటిని నమ్మించడానికి సొంత పత్రికకు వందల కోట్లతో ప్రకటనలు గుప్పిస్తారా అని శ్యామ్‌చంద్ర శేషు ప్రశ్నించారు.

### మద్యపాన నిషేధమంటే లక్షన్నర కోట్ల కల్తీమద్యం విక్రయించడమా?

జగన్ చేస్తున్న మోసాన్ని ప్రతి తల్లి, విద్యార్థి గమనించాలి. మీ ముందుకు వచ్చినప్పుడు చొక్కా పట్టుకొని నిలదీయండి. జగన్‌ను ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదు. ఎవరు ఎన్ని పెళ్లిళ్లు చేసుకుంటే ఈ జగన్‌రెడ్డికి ఎందుకు? ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల్ని, ప్రజల్ని గౌరవించకుండా వ్యక్తిగత దూషణలు చేసే అధికారం జగన్‌కు ఎవరిచ్చారు? ప్రజల్ని మోసగిస్తూ సిగ్గులేకుండా ఇంకా 98.5 శాతం హామీలు అమలు చేశానని ఎలా చెప్పుకుంటార్డీ? మద్యపాననిషేధం అంటే వీధికో మద్యం దుకాణం పెట్టి, ధరలు పెంచి కల్తీ మద్యం అమ్మి, ప్రజల ప్రాణాలు తీయడమా? మద్యపాన నిషేధం అనిచెప్పి లక్షన్నర కోట్ల కల్తీ మద్యాన్ని విక్రయిస్తున్న జగన్‌రెడ్డికి మహిళలంతా తగిన విధంగా బుద్ధి చెప్పాలని శ్యామ్‌చంద్ర శేషు అన్నారు.

### సంక్షేమ పథకాలకు కోతపెట్టడానికే విద్యుత్ బిల్లులు పెంచారు

చంద్రబాబునాయుడు గతంలో ప్రజల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాల్ని రద్దు చేసిన జగన్, జనాన్ని ఉద్ధరించానని చెప్పడం పచ్చి అబద్ధం కాదా అని శ్యామ్‌చంద్ర శేషు ప్రశ్నించారు. ప్రజలకు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల్లోని లెక్కలన్నీ అవాస్తవాలే. 2019-20 సంవత్సరంలో అమ్మఒడి ఆర్థిక సాయాన్ని 42.80 లక్షల మంది తల్లులకిస్తే, 2022-23 నాటికి లక్షా 34 వేలమందికి అన్యాయం చేశారు. ఏలూరు జిల్లాలోనే 11, 842 మంది తల్లులు అమ్మఒడి పథకానికి అనర్హులు అయ్యారు. జగన్ పెంచిన కరెంట్ చార్జీల కారణంగానే వారికి అమ్మఒడి పథకం సొమ్ము అందలేదు. సంక్షేమ పథకాలకు కోత పెట్టడానికి జగన్ ప్రజలపై ప్రయోగించిన అస్త్రమే విద్యుత్ ఛార్జీలపెంపు. ఆ వంకతో అమ్మఒడికి, పింఛన్లకు, ఇంటిపట్టాలకు అన్నింటికీ కోతపెట్టారు. దళిత, బలహీన వర్గాలకు జగన్ తీరని ద్రోహం చేస్తున్నారు. జగన్ తప్పిదాలకు త్వరలోనే తగినమూల్యం చెల్లించుకుంటారని శ్యామ్ చంద్రశేషు హెచ్చరించారు.

### చంద్రబాబు నివాసం ఉంటున్న

# కరకట్ట ఇల్లు జప్తు చేయడం దుర్మార్గం

**రాష్ట్రంలో ఆయనకు ఇల్లు లేకుండా చేయాలనే ఈ ఆటంకాలు ◆ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**

అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఆయన బృందం ప్రతిపక్షాలను ఇబ్బందిపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడూతూ.... వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు వీధీ రౌడీల్లా వ్యవహరిస్తూ పైశాచిక అనందం పొందుతున్నారు. నిన్న చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట ఇల్లు జప్తు చేశారంటూ అతి అల్పబుద్ధి కలిగిన సజ్జల రామకృష్ణారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ వ్యక్తపరిచిన శునకానందం ఆశ్చర్యాన్ని కలిగించింది. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు, ప్రతిపక్షం ఉండకూడదని ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ్యమా? అడుగడుగునా ప్రతిపక్షనేత, చంద్రబాబు కదలికలకు అడ్డంకులు కలిగిస్తుంది అందుకేనా? ఆయన అద్దెకు ఉంటున్న ఇల్లు జప్తు చేస్తే.. ఆ తగవు ఇంటి యాజమాని లింగమనేని రమేష్‌కి, ప్రభుత్వానికి మధ్య... అందులోకి చంద్రబాబునాయుడిని ఎందుకు లాగుతున్నారు? చంద్రబాబు కుప్పంలో నూతన గృహ నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? ఆయన ఇల్లు కట్టుకోవడం జగన్‌రెడ్డికి ఇష్టం లేదా? తాడేపల్లిలో జగన్‌రెడ్డి ఇళ్లు కట్టుకోవాలంటే ఆనాడు



ముఖ్యమంత్రి, ఆగమేఘాల మీద అనుమతులు ఇచ్చారే. మరి, మీరెందుకు చంద్రబాబుకు అనుమతులివ్వరు? ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబుపై ముఖ్యమంత్రికి ఎందుకు అంత కక్ష? చంద్రబాబు ఇంటిపైన దాడి విషయంలో, వీధి రౌడీలా వ్యవహరించిన జోగి రమేష్‌కు ప్రమోషన్ ఇచ్చి మంత్రిని చేస్తారా? పార్టీ ప్రధాన కార్యాలయం మీద దాడి చేసిన చిరు నాయకుడికి పెద్దనాయకుడుగా ప్రమోషన్ ఇస్తారా అని వర్ల ప్రశ్నించారు. గతంలో బాధిత మాదిగ కుటుంబాలను పలకరించటానికి ఆత్మకూరు వెళ్తున్న చంద్రబాబును ఇంటిలోనుండి బయటికి రాకుండా గేటుకు ఎందుకు తాళ్లు కట్టి నిర్బంధించారు? అడుగడుగునా చంద్రబాబు పర్యటనలకు అడ్డు తగిలి, చిల్లర కేసులు పెట్టి ఆటంకం కలిగిస్తారా? ఆయన్ని ఇబ్బంది పెట్టాలని అనపర్తిలో చిమ్మ చీకటిలో 8 కిలోమీటర్లు కాలి నడకన నడిపిస్తారా? లింగమనేని రమేష్ కట్టిన ఈ ఇంటికి అనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అన్ని అనుమతులు ఇచ్చారని ఈ నాటి ముఖ్యమంత్రికి తెలుసా? ప్రతిపక్ష నాయకుడుగా జగన్ అధికార నివాసంగా లోటస్‌పాండ్ లోని ఇంటికి అనమతి ఇచ్చింది నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని మీకు తెలియదా? మరి ఈనాడు మీరు ముఖ్యమంత్రిగా ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబుకు ఎందుకు అనుమతులు ఇవ్వరు? చంద్రబాబుకు ఇల్లు లేకుండా, కట్టుకోవడానికి అనుమతులు ఇవ్వకుండా ఆయనను రోడ్డున పడేద్దామనుకుంటున్నారా? మీరెన్ని కుట్రలు పన్నినా, ఆయనకు ఇల్లు లేకుండా ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ప్రస్తుతం ఉంటున్న ఇంటి నుండి బయటికి పంపినా, ఆయన కోట్లాదిమంది ప్రజల గుండెల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయాన్ని వైసీపీ నేతలు గమనించాలని వర్ల రామయ్య హితవు పలికారు.

## సుదర్శన్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలి

**డీజీపీకి వర్ల రామయ్య లేఖ**

అమరావతి (చైతన్యరథం): పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిన తంబళ్లపల్లె తెలుగు యువత నాయకుడు సుదర్శన్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలంటూ రాష్ట్ర డీజీపీకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ రాశారు. సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టాడంటూ సుదర్శన్‌రెడ్డిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారన్నారు. సుదర్శన్‌రెడ్డి అరెస్ట్‌లో పోలీసులు సుప్రీంకోర్ట్ మార్గదర్శకాలను పాటించలేదు. పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లఘించడం పోలీసులకు సాధారణ అంశంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో డీజీపీ కలుగ చేసుకోని సుదర్శన్ రెడ్డిని వెంటనే విడుదల చేయించాలి. అక్రమ అరెస్ట్‌లు చేస్తున్న పోలీసులు అధికారులపై సమగ్ర విచారణ చేయించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ మార్గదర్శకాలు పాటించేలా పోలీసులను అందేశించాలని ఆ లేఖలో వర్ల కోరారు.

## చైతన్య రథయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో శనివారం నాడు భీమిలి నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర బస్సు యాత్రలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ కార్యకమానికి ముఖ్యతిథులుగా మాజీ మంత్రులు కళా వెంకటరావు, బండారు సత్య



నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, గాజువాక నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ పల్లా శ్రీనివాసరావు, మాజీ మంత్రి కొండ్రు మురళి మోహన్, శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవి కుమార్, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**- ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలి**

**- వైసీపీ దౌర్జన్యాలకు ఓటుతో బుద్ధి చెబుదాం పులివర్తి సుధారెడ్డి**

**తిరుపతి (చైతన్యరథం):** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, నేటి వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పెర్కొన్నారు. శనివారం చంద్రగిరి మండలం, కొత్త శానంబట్ల, గంగుడుపల్లి, తుంగరాం పల్లి పంచాయి తీలలో ఆమె బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో సమావే శమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్త మినీ మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకువెళ్లాలని, అన్ని విషయాలను కూలంకషంగా



వివరించాలన్నారు. స్థానిక శాసన సభ్యుడు ఓటరు జాబితాలో అవకతవకలకు పాల్పడటంలో దిట్టని, ఆ అవకతవకలపై దృష్టి సారించాలని బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలను కోరారు. ఎమ్మెల్యేగా పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు.వైసిపి నాయకుల దౌర్జన్యాలు, ధమనకాండలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు.

# అమరావతిని నాశనం చేసిన జగన్‌రెడ్డిని గద్దె దింపాలి

**రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన సైకోని తరిమేయాలి - వైసీపీ నాయకుల తప్పుడు కార్యక్రమాలకు పోలీసులు కాపు కాయడం సిగ్గుచేటు - భవిష్యత్ గ్యారంటీ బస్సు యాత్రలో టీడీపీ నేతల పిలుపు**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ నాయకులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ప్రతి చోటా మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ప్రజలకు వివరిస్తూ యాత్రలు సాగుతున్నాయి.

**జూన్ 1 లో..**

విశాఖ పార్లమెంట్ భీమిలి నియోజకవర్గంలో టిడిపి భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో దుర్గాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సు యాత్రను ప్రారంభించారు. విశాఖ ఉత్తర నియోజవర్గంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున అరాచకాలు, దోపిడీలు సాగుతున్నాయి. విశాఖ రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. వైసిపి వచ్చాక విశాఖలో శాంతియుత వాతావరణం దెబ్బతీశారు. జగన్, విజయ సాయిరెడ్డిల ఆశీస్సులు చూసుకునే వైసీపీ పేటియం బ్యాచ్, భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. టిడ్కో లబ్దిదారులను పక్కనపెట్టి తమ అనుచరులకు ఇచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నారు. ఇష్టం వచ్చినట్లు జాబితాలు మార్చేసి నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారు. ఏపి అర్ధిక పరిస్థితి పూర్తిగా దెబ్బతింది. ప్రతి ఇంటి యజమానిపై పదిలక్షల అప్పు భారాన్ని జగన్ మోపారు. ఈ ఆపద నుంచి రాష్ట్రం బైటపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు.

**అడ్డుకున్న పోలీసులు**

విశాఖలో టిడిపి భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా రుషికొండ వద్దకు సెల్ఫీ చాలెంజ్ కి వెళ్తున్న టిడిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. రిషికొండ సందర్శనకు అనుమతి తీసుకోలేదని పోలీసులు అడ్డుకున్నారు. భీమిలి నియోజకవర్గంలో టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా ఐటి హిల్స్ వద్ద టిడిపి నాయకులు సెల్ఫీచాలెంజ్ లో పాల్గొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఐటీ హిల్స్ అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఐటీ హబ్ వద్ద సెల్ఫీ కార్యక్రమం అనంతరం భూ కబ్జా చేసి అత్యంత చౌక ధరలకు సూట్ కేస్ కంపెనీలకు ధారా దత్తం చేసిన ఎన్ సి సి భూముల వద్ద సెల్ఫీ కార్యక్రమం చేపట్టారు. జీవీఎంసీ ఏడవ వార్డులో తెలుగుదేశం పార్టీ హయాంలో నిర్మించి ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వకుండా శిధిలావస్థకు తీసుకు వచ్చిన టిడ్కో గృహాల వద్ద సెల్ఫీ కార్యక్రమం నిర్వహించారు. పూర్తి చేయని పాండ్రంకి బ్రిడ్జి వద్ద సెల్ఫీ ఫోటో



జివిఎంసి ఆరో వార్డు వైయస్సార్ క్రికెట్ స్టేడియం దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. జి వి యం సి ఐదో వార్డ్ పరదేశి పాలెం లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి గంభీరం మీదుగా మంగమారిపేట కూడలి చేరుకొని భీమిలి వైపుగా జివిఎంసి మూడో వార్డు లో కోస్టల్ కారిడార్ రోడ్డులో సెల్ఫీ మరియు మత్యకార సోదరులతో మాటామంతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం బోయ వీధి మీదుగా చిన్న బజార్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడినుండి బ్యాంక్ కాలనీ మీదుగా అనిల్ ప్రసాద్ ఫామ్ హౌస్ చేరుకొని భోజన విరామం అనంతరం తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు అనిల్ ప్రసాద్ ఫామ్ హౌస్ నుండి బ్యాంక్ కాలనీ వైపుగా బయల్దేరి జి వి యం సి రెండో వార్డ్ బ్యాంక్ కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్ర ప్రారంభివచారు. అక్కడనుండి అభివృద్ధికి నోచుకోని చిల్లపేట చెరువు దగ్గర సెల్ఫీ ఫోటో కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు అన్యాయం చేసి లాక్ డౌన్ చేసి భూములను అమ్ముకున్న చిట్టివలస జూట్ మిల్ దగ్గర సెల్ఫీ ఫోటో కార్యక్రమం అనంతరం తగరపువలస కూడలి లో మూసేసిన అన్న క్యాంటీన్లకు ప్రతీకగా అన్న క్యాంటీన్ దగ్గర సెల్ఫీ ఫోటో కార్యక్రమం నిర్వహించారు. తగరపువలస మెయిన్ రోడ్డు లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఆనందపురం పూల మార్కెట్ చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ ఉన్న రైతులు మరియు వ్యాపారులతో మాటా మంతి కార్యక్రమం నిర్వహించారు. స్థలం కేటాయించి నిధులు మంజూరైనా కార్యరూపం దాల్చని ఆనందపురం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్థలం వద్ద సెల్ఫీ ఫోటో కార్యక్రమం అనంతరం బోని మీదుగా పద్మనాభం వెళ్లారు. ఎన్నికల్లో ప్రమాణం చేసి శిలాఫలకం వేసి కార్యక్రమం అనంతరం పద్మనాభం మండలం చేరుకున్నారు. రాత్రి 8 గంటలకు గోస్తని స్కూలు దగ్గరలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ అనంతరం బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు పల్లె నిద్రకు వెళ్లారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... రాష్ట్రంలో సంక్షేమ పథకాలను తీసుకువచ్చింది అన్న ఎన్ టి ఆర్ అన్నారు. విశాఖను అభివృద్ధి చేసింది చంద్రబాబే. భీమిలికి ఐటీ పరిశ్రమ ను తీసుకువచ్చారు. భీమిలి నియోజకవర్గంలో అత్యంత విలువైన భూములను వైసీపీ నాయకులు దోచుకున్నారు. విశాఖలో జరిగిన భూ కబ్జాలపై టీడీపీ ప్రభుత్వం రాగానే జ్యూడిషియల్ విచారణ జరిపించాలని చంద్రబాబును కోరుతున్నాను. హుద్ హుద్ సమయంలో బస్సులో ఉండి విశాఖను పునర్ నిర్మించిన వ్యక్తి చంద్రబాబు. సీఎం జగన్ ఆయన సతీమణి విశాఖకు వచ్చారంటే భూములుపైనే దృష్టి పెడతారు.

విశాఖ పార్లమెవటు టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ..టీడీపీ మినీ మేనిఫెస్టో కి విశేష స్పందన వస్తోందన్నారు. సీఎం జగన్ దుబారా ఖర్చును సంపదగా మార్చుకొని సంక్షేమ పథకాలు అందిస్తాము. సంపదను సృష్టించడంలో చంద్రబాబు దిట్ట. పేద ప్రజల రక్తాన్ని సీఎం జగన్ జలగలా పీల్చుకు తాగుతున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు దోచుకున్న వ్యక్తి జగన్. రాష్ట్రాన్ని అప్పుల బాధ నుంచి బయటకు తీసుకు రాగలిగే శక్తి ఒక చంద్రబాబునాయుడుకే ఉంది. భీమిలి నియోజకవర్గంలో సీఎం జగన్ అత్యధికంగా దోచుకున్నారు. రాష్ట్రాన్ని అప్పుల అంధ్ర ప్రదేశ్ గా సీఎం జగన్ మార్చేశారు.

విశాఖ మాజీ మంత్రి కళా వెంకట రావు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఖాతా లోకి రావడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సీఎం జగన్ ఒక చేతితో 10 రూపాయిలు ఇచ్చి ఇంకో చేతితో 100 రూపాయిలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో మద్యం తాగి అనేక మంది అనారోగ్యాలు పాలయ్యారు. రాష్ట్రంలో ఇసుక పేరుతో దోచుకుంటున్నారు. రాష్ట్రంలో మరో కొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం. అలుపెరగని వీరుడు చంద్రబాబు నాయుడు.మన రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో 30 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిశ్రమలలో ప్రమాదాలు పెరుగుతున్నాయి తప్ప పరిశ్రమలు రాష్ట్రానికి రావడం లేదు. లోకేష్ యువగళం పాదయాత్ర నిర్విరామంగా



# అమరావతిని నాశనం చేసిన జగన్‌రెడ్డిని గద్దె దింపాలి










సాగుతుంది. రానున్న ఎన్నికలలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యేలు గంది బాబ్జి, లలిత కుమారి, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బుద్దా నాగజగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

**జోన్ -3లో..**

గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఉదయం 10 గంటలకు తాడికొండ నియోజకవర్గం, తుళ్లూరు మండలం, వడ్డమాను గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి బస్సు యాత్ర ప్రారంభించారు. సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు స్వాగతం పలికారు. ఉదయం 11 గంటలకు అనంతవరం గ్రామంలో వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12:15 గంటలకు అనంతవరం గ్రామంలో తెదేపా హయాంలో కట్టిన టిడ్కో గృహాలను చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మధ్యాహ్నం 1:15 గంటలకు నెక్కల్లు గ్రామంలో తెదేపా హయాంలో నిర్మించిన బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్‌ని చూపించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మధ్యాహ్నం 2:30 గంటలకు పెదపరిమిలోని శ్రీనివాసరావు కల్యాణ మండపంలో 1000 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఐనవోలు గ్రామంలో టీడీపీ హయాంలో నిర్మించిన విట్ ఏపీ క్యాంపస్, ఎన్జీఓ గృహాలు, జడ్జిల క్వార్టర్స్, ఎమ్మెల్యే క్వార్టర్స్ చూపించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. సాయంత్రం 7 గంటలకు వెలగపూడి గ్రామంలో తవ్విన రోడ్లను చూపించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. సాయంత్రం 7.30 గంటలకు ఉద్దండరాయునిపాలెం గ్రామంలో తెదేపా హయాంలో చేపట్టిన అమరావతి రాజధాని శంకుస్థాపన వద్ద సెల్ఫీ చాలెంజ్ చేశారు. సాయంత్రం 8 గంటలకు తుళ్లూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు జీవీ అంజనేయులు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారవు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్, గుంటూరు ఈస్ట్ ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, గుంటూరు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దాసరి రాజా మాస్టారు, మానుకొండ శివప్రసాద్, చిట్టాబత్తిన శ్రీనివాసరావు (చిట్టిబాబు), కూచిపూడి విజయ, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సుఖవాసి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు తలతోటి సురేంద్ర, మండల అధ్యక్షులు దనేకుల వెంకట సుబ్బారావు, తలసిల ప్రసన్నకుమార్, మల్లిపెద్ది రమేష్, మండవ చిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజధాని అమరావతి ప్రాంతమైన పెదపరిమిలో టీడీపీ తాడికొండ నియోజకవర్గ ఇంచార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ. బోగస్ బటన్ నొక్కుడు పేరుతో మోసపు పరిపాలన చేస్తూ జగన్ నయవంచన చేస్తున్నారరన్నారు. ఒకపక్క ప్రజలను, మరోపక్క విద్యార్థులను నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలకు కొత్త పేర్లు పెట్టి ప్రజలను, విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతురథం పేరుతో గత ప్రభుత్వం హయాంలో కోట్లాది రూపాయల పథకం అమలు చేస్తే నేడు పథకాన్ని నిర్వీర్యం చేసారు. అమ్మకు వందనం పేరుతో టీడీపీ మ్యానిఫెస్టోలో ఇంటిలో ఎంతమంది చదువుకొనే పిల్లలు ఉంటే అంతమందికీ పథకం అమలు చేస్తాం. వైసీపీ హయాంలో పూర్తిగా నాశనం అయిపోయిన పరిస్థితి అమరావతిలో కనబడుతోందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీవి ఆంజనేయులు మాట్లాడుతూ.... అమరావతి రాజధానికి మంచి రోజులు త్వరలోనే రాబోతున్నాయనడానికి నిదర్శనం భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో బస్ యాత్ర విజయవంతం అవ్వడమేనన్నారు. రాబోయే రోజుల్లో అమరావతి అభివృద్ధి పరుగులు పెట్టబోతుందని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి, మహిళలకు రక్షణలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. పేదల రాజ్యం రావాలంటే చంద్రన్న రావాలని పిలుపునిచ్చారు.

మాజీమంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ....కులమతాలకు అతీతంగా దేశంలో ఏదైనా రాజధాని ఉందంటే అది అమరావతి రాజధాని ఒక్కటేనన్నారు. సంపద సృష్టించే రాజధాని అమరావతిని వైసీపీ అధికారంలోకి రాగానే సర్వనాశనం చేసింది. ముఖ్యమంత్రి ఒక మానసిక రోగి. అందుకే అమరావతిలో అభివృద్ధి లేకుండా చేశాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పులివెందుల రాజకీయాన్ని అమలు పరచాలని శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు ముఖ్యమంత్రి జగన్. అమరావతిలో రాజధాని మహిళలు పోరాటం చేస్తుంటే పోలీసుల బూటుకాళ్ళ కింద మహిళల కంఠాలు నలిగిపోయిన సంగతి ఇంకా మరచిపోలేదు. రాష్ట్రంలో ప్రతిఒక్కరు వైసీపీపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా బలం. యువగళం అంటూ నారా లోకేష్ పాదయాత్రతో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి వణుకు పుట్టుకుందన్నారు.

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ... రైతులు తరతరాలుగా నమ్ముకున్న భూమిని రాజధాని అభివృద్ధి కోసం ఇస్తే అలాంటి అమరావతిని సర్వనాశనం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అమరావతి అమరావతి రాజధాని పోరాటం అజరామం. స్ఫూర్తిదాయకం అంటూ కొనియాడారు. అధికార పార్టీలో ఉన్న కొంతమంది నేతలు దొంగతనాలకు పాల్పడిన ఘటనలు కోకొల్లలు. చివరకు వైసీపీ నేతలకు సైతం రక్షణలేని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుంది అనటానికి వైసీపీ ఎంపి కుటుంబ సభ్యుల కిడ్నాప్ చేయడమే అంటూ గుర్తు చేశారు.

జోన్ -5 లో..

అనంతపురం పార్లమెంట్ పరిధిలో మూడవ రోజు బస్సు యాత్ర అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి గారి ఆధ్వర్యంలో నగరంలోని జేఎన్‌టీయూ వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్ల ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో ప్రారంభించారు. జేఎన్‌టీయూ వద్ద తెదేపా ప్రభుత్వహయాంలో పూర్తిచేసిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను తెదేపా నాయకుల బృందం చేరుకొని సెల్ఫీ దిగారు. సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి నుండి హౌసింగ్ బోర్డు మీదుగా కలెక్టర్ ఆఫీసు ఎదురుగ ఉన్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నాయకుల బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరంలోని చెరువుకట్టపై తెదేపా ప్రభుత్వహయాంలో ఏర్పాటుచేసిన జన్మభూమి పార్కును ఇప్పటి వైసీపీ పాలకులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఈ ప్రాంతాన్ని నాయకుల బృందం సందర్శించి సెల్ఫీ దిగారు. గుత్తి రోడ్డు లో వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిన అన్న కాంటీన్ ను సందర్శించి నాయకుల బృందం సెల్ఫీ దిగారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న కల్లూరు సుబ్బారావు మ్యూజియం భవనాన్ని సందర్శించి సెల్ఫీ దిగారు. రామచంద్ర నగర్ మీదుగా ఎర్రనేల కొత్తలు ప్రాంతం చేరుకొంది. అక్కడ పార్టీలో స్థానికులు కొందరు పార్టీలో చేరారు. మరాఠీ కాలనీలో ఏర్పాటుచేసిన రచ్చబండ కార్యక్రమంలో ఇటీవల చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలు, వైసీపీ అవినీతి అక్రమాలపై నేతలు ప్రసంగించారు.

అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇంచార్జ్ వి. ప్రభాకర్ చౌదరి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామమోహన్, గాజుల అదెన్న, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు టి.ఆదినారాయణ, దేవళ్ల మురళి, కురుబ శివబాల, వెంకటశివుడు యాదవ్, గోనుగుంట్ల విజయకుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జె. గౌస్ మొద్దీన్, నగర కమిటీ కార్యవర్గం, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు నాయకులు, ముఖ్యులు పాల్గొన్నారు.

# పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు అడుగంటిన పారిశ్రామిక ప్రగతి

### పారిశ్రామిక గ్లోబల్ సమ్మిట్

చంద్రన్న : 5 ఏళ్లల్లో 3 సమ్మిట్లు

జగన్ : 4 ఏళ్లల్లో 1 సమ్మిట్

నష్టం : అభివృద్ధి శూన్యం

ANDHRA PRADESH
India's Sunrise State


### విద్యుత్ సరఫరా

చంద్రన్న: 5 ఏళ్లల్లో 24 గంటలు విద్యుత్

జగన్ : 4 ఏళ్లలో పవర్ హాలిడేస్ పన్నులు బారాలు పెంపు

నష్టం : పవర్ హాలీడేస్ తో నష్టపోయిన పరిశ్రమలు








### పారిశ్రామిక వృద్ధిరేటు

చంద్రన్న : 5 ఏళ్లలో 10.56%

జగన్ : 4 ఏళ్లల్లో - 3.26%

నష్టం : రాష్ట్ర పరిస్థితులు దిగజారాయి.

### విదేశీ పెట్టుబడులు

చంద్రన్న : 5 ఏళ్లల్లో 3వస్థానం

జగన్ : 4 ఏళ్లల్లో 13వ స్థానం

నష్టం : కుంటుపడిన పారిశ్రామికాబివృద్ధి



### పరిశ్రమల పేరుతో భూముల అన్యాక్రాంతం

చంద్రన్న : 5 ఏళ్లల్లో 0 స్వాధీనం

జగన్ : 4 ఏళ్లల్లో 18 వేలు భూములు స్వాధీనం

నష్టం : భవిష్యత్తు అవసరాలకు భూమిలేకుండా దోపిడి




### పారిశ్రామికాభివృద్ధి విధానం

చంద్రన్న : 5 ఏళ్లల్లో 1వ స్థానం

జగన్ : 4ఏళ్లల్లో 13 వస్థానం

నష్టం : పారిశ్రామికాభివృద్ధి పడిపోయింది

Dalit Indian Chamber of Commerce and Industry
DICCI
Developing Business Leadership
Andhra Pradesh Chapter

### ఎస్సీలకు పారిశ్రామిక ప్రోత్సాహలు

చంద్రన్న : 5ఏళ్లల్లో 50 శాతం రాయితీ స్వయం ఉపాధిలోన్లు

జగన్ : 4 ఏళ్లల్లో 0 శాతం రాయితీ

నష్టం : ఎస్సీల అభివృద్ధి పాతాళంలోకి.

చైతన్యరథం

# పేదల భూముల్ని చుక్కల భూమి జాబితా నుంచి తొలిగించండి

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మధ్యవర్తి దళారీల ఆగడాలని అరికట్టాలి
- జిల్లా రిజిస్ట్రేషన్ అధికారికి వినతిపత్రం అందజేసిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరిప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం) :** పేదలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా భూముల్ని కొందరు వైసీపీ నాయకులు కబ్జా చేసి స్వాధీనం చేసుకోవాలని, తమ పలుకుబడిని ఉపయోగించి ఉద్దేశ పూర్వకం గానే చుక్కల భూముల జాబితాలో చేర్చి లేనిపోని వివాదాల సృష్టిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా రిజిస్ట్రేషన్ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సప్తగిరి మాట్లాడుతూ... గ్రామాల్లో స్థానికంగా ఉన్న అధికారపార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ సెక్షన్‌ను దుర్వినియో చేస్తూ, పేదల భూముల్ని చుక్కల భూమి జాబితాలో చేర్చడం దారుణమన్నారు. వీటిని తొలగించు కోవడానికి పేదలు మండల కార్యాలయాలు చుట్టూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని, పైగా ఈ నాయకులే ఇదే పేదలకు మాయ మాటలు చెప్పి మచ్చిక చేసుకుని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. పేదల భూముల్ని చుక్కలు జాబితాలో చేర్చడం వెనుక అధికారపార్టీ వ్యవసాయ భూములే కాకుండా ఇంటి పట్టాలు, నివాస స్థలాలను సైతం చుక్కల భూముల్లో పెట్టి వివాదాలు సృష్టిస్తున్నారని, పంచాయతీ కార్య దర్శులకు, రిజిస్ట్రేషన్ చట్టంపైన అవగాహన లేని వారికి పంచాయతీ కార్యదర్శులకు రిజిస్ట్రేషన్ చేసే అధికారాన్ని కట్టబెట్టడం కూడా ఈ కుట్రలో భాగమేనన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద దళారీల ఆగడాలు అడ్డు, అదుపు లేకుండా పోతున్నాయని, పేదలు అనుభవంలో ఉన్న భూము ల్ని విచారించి చుక్కల భూమి జాబితా నుండి తొలగించి వారికి ఆ భూములపై సంపూర్ణ హక్కుల్ని కల్పించాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, కార్పొరేటర్ అశోకన్, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు, బిసి సెల్ పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షులు ధరణి ప్రకాష్, టిడిపి నాయకులు బాబు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

- పిలుపునిచ్చిన బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు



**నెల్లూరు (చైతన్యరథం) :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రస్తుతం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సాగుతున్న నేపథ్యంలో జిల్లాలో యువగళం పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు కోరారు. ఈ మేరకు శనివారం స్వర్ణకారులపై పోలీసుల వేధింపులకు జీవో నంబర్ 272 సవరించాలని డిమాండ్ చేస్తూ "యువగళంలో స్వర్ణకారుల గళం" అనే జెండాను అవిష్కరించారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి అధికారం కోసం మోసపూరిత హామీలతో స్వర్ణకారులను పూర్తిగా మోసం చేశారని మండిపడ్డారు. విశ్వ బ్రాహ్మణులకు ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవీని కూడా ఇవ్వలేదని, విశ్వ బ్రాహ్మణులకు తాళిబొట్లు తయారు చేసే హక్కుని ఇస్తాని హామీ ఇచ్చిన జగన్ ఇంత వరకు ఆ పనిచేయాలేదన్నారు. స్వర్ణకారులపై పోలీసుల వేధింపులకు జీవో నంబర్ 272ని సవరించలేదని, గడిచిన నాలుగేళ్లలో ఏ ఒక్క హామి నెరవేర్చ లేదన్నారు. విశ్వబ్రాహ్మణులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఉత్తిత్తి సంక్షేమ మండలి ఏర్పాటు చేశారు.

స్వర్ ్ణకారులకు ఉపాది కోసం శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణుల హక్కులకై నిరంతరం పోరాటం చేస్తానని, స్వర్ణకారుల సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకు వెళ్తానని సుబ్బారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యరగాని కోటేశ్వరరావు కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

- బాధిత కుటుంబానికి అందజేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల (చైతన్యరథం):** యరగాని కోటేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయలు అర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందజేయడం జరిగింది. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం మరణించిన యరగాని కోటేశ్వరరావు నివాసానికి యరపతినేని శ్రీనివాస రావు విచ్చేసి, వారి చిత్రపటానికి నివాళులర్పించటం జరిగింది. యరగాని కోటేశ్వరరావు వైసీపీ పార్టీకి చెందినప్పటికీ ప్రమాదం జరిగిన వెంటనే మానవతా దృక్పథంతో హాస్పిటల్‌కి వెళ్లి ఆయనను యరపతినేని పరామర్శించారు. యరగాని కోటేశ్వరావు కుటుంబ సభ్యులకు రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. యారగాని కోటేశ్వరావు మనవళ్లను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని, టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇల్లు కట్టిస్తామని, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి, వారి కుటుంబ సభ్యులను యరపతినేని శ్రీనివాసరావు పరామర్శించడం జరిగింది.

## భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేయండి

- శ్రేణులకు కే.ఈ శ్యామ్ బాబు పిలుపు

**పత్తికొండ (చైతన్యరథం) :** పేదవాడి భవిష్యత్తే లక్ష్యంగా తెలుగుదేశంపార్టీ ప్రతిష్ఠాత్మకంగా రూపొం దించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టీడీపీ చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర" ఈ నెల 4వ తేదీన పత్తికొండ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యం లో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కే.ఈ శ్యామ్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు పత్తికొండలోని పార్టీ కార్యాలయంలో సమీక్షా సమా వేశం నిర్వహించారు. టీడీపీ మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మినీమ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించేందుకే రూపొంది ంచిన చైతన్య రథయాత్రను విజయవంతం చేయా లన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయ న్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి



రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో దళితులకు రక్షణ లేదు



- నరసరావుపేట ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత ద్రోహి జగన్ రెడ్డి కార్యక్రమం
- దళితుల మేనమామనని చెప్పుకొని, కంసమామలాగా దళితులకు ద్రోహం చేశారు
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట (చైతన్యరథం):** నరసరావుపేట ఎస్సీసెల్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ అధ్వర్యంలో దళిత ద్రోహి జగన్మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని శనివారం నాడు నరసరావుపేటలో నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి ఎస్సీ సెల్ నాయకులు భారీ సంఖ్యలో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళు లర్పించారు. జగన్‌రెడ్డి విధ్వంస పాలనను ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా చదలవాడ అరవిందబాబు మాట్లాడు తూ.... జగన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో 256 మంది దళితులపై దాడులు చేశారని, 30 వేల మంది ఎస్సీలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టారని ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే అట్రాసిటీ కేసును జగన్మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీలను అణచటానికే ఉపయో గిస్తున్నారని ధ్వజమెత్తారు. చదువుకొని జ్ఞానవంతులైన దళిత బిడ్డలు జగన్ చేస్తున్న ద్రోహాన్ని ప్రశ్నిస్తున్నారని... కాబట్టే వారిపై దాడులు పెరిగిపో తున్నాయన్నారు. 33 వేల కోట్ల ఎస్సి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన ఆర్థిక నేరగాడు జగన్మోహన్‌రెడ్డి అని మండ పడ్డారు. దళితులకు మేనమామ అని చెప్పుకునే జగన్మోహన్‌రెడ్డి దళితుల వినాశనాన్ని కోరుకునే కంస మామగా మారారన్నారు. గోనుగుంట్ల కోటేశ్వర రావు మాట్లాడుతూ... జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 23 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశారని, గత ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన 12 వేల ఎకరాల భూ ములను బలవంతంగా లాక్కొని దళి తులకు మోసం చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితుల నుఊచకోత కోశారని, ప్రశ్నించిన ప్రతి దళితుడ్ని పొట్టనబెట్టుకున్నారని అన్నారు. పల్నాడు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్ట కిరణ్ మాట్లాడుతూ.... జగన్మోహన్ రెడ్డికి దళితులు అంటే మొదటి నుంచి చిన్న చూపేనని, చంద్రబాబు దళితులకు విదేశీ విద్య అందిస్తే... జగన్మోహన్‌రెడ్డి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యా విధానం మార్చడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్టా కిరణ్, మానుకొండ జాహ్నవి, చింతిరాల బాలు, గిద్దల వెంకటేశ్వర్లు, జిపి కుమార్, పెరికల రాయప్ప, కూకట్లపల్లి రాజు, కొండేపోగు సునీల్, మల్లవరపు శ్యామ్, కొత్తపల్లి జయ రావు, మాతంగి బంగారం, తాళ్లూరి రాజు, మేదబలిమి వెంకటే శ్వర్లు, సాల్మన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు అండగా నిలుస్తున్న నారా లోకేష్

- సొంత నిధులతో పలువురుకి తోపుడు బండ్లు అందజేత



**మంగళగిరి (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి పట్టణంలోని పలువురి చిరువ్యాపారులకు అండగా నిలుస్తున్నారు. పట్టణంలో జీవనోపాధి నిమిత్తం చిరువ్యాపారం చేసుకునే వారికి తన సొంత నిధులతో తోపుడు బండ్లు అందజేస్తున్నారు. ఇప్పటికే వందలాది తోపుడు బండ్లు అందజేసిన ఆయన శనివారం మరో ఇద్దరు లబ్ధిదారులకు తోపుడు బండ్లు అందజేశారు. మంగళగిరి పట్టణం 9వ వార్డుకు చెందిన రజక సోదరి గజ్జల కొండ కోటేశ్వరి 9వ వార్డులో ఇస్త్రీ చేసుకుంటూ సొంత బండి లేక ఇబ్బంది పడుతున్న తనకు ఇస్త్రీబండిని అందజేయవలసిందిగా నారా లోకేష్‌కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. స్పందించిన మంగళగిరిలోని లోకేష్ కార్యాలయం గజ్జల కొండ కోటేశ్వరి జీవనోపాధి నిమిత్తం ఇస్త్రీ బండిని స్థానిక టీడీపీ నాయకుల ద్వారా అందజేయించారు. పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ నన్నిబి అద్దె బండిపై ఆకు కూరల వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సొంతగా బండిని అందజేయాలని నారా లోకేష్ అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. నన్నిబి జీవనోపాధి నిమిత్తం తోపుడు బండిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, 29వ వార్డు అధ్యక్షుడు షేక్ హాజీ కరిముల్లా, పట్టణ పార్టీ మైనర్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, గుంటూరు పార్లమెంటరీ మైనార్టీ కార్యదర్శి షేక్ ఖాదర్ వలీ,పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ సమీరా,పట్టణ మైనారిటీ కార్యదర్శి షేక్ బాషా, షేక్ బాజీ, షేక్ షబ్బీర్, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధకు మంగళగిరి నియోజకవర్గంలో త్వరలో అధికారిక హోదా



**మంగళగిరి (చైతన్యరథం):** ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తన లోకల్ ప్రోటోకాల్ కోసం మంగళగిరి నియోజక వర్గాన్ని ఎంచుకున్నారు. ఈ మేరకు తన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరి రేవు ముత్యాలరాజుకు తెలియ జేశారు. ఇప్పుడు పంచుమర్తి అనురాధకు లోకల్ ప్రోటోకాల్ రావడం వల్ల, నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యక్రమాలు అన్నిటిలో పాల్గొనే అవకాశం పెరగడంతో పాటు, మంగళగిరి మున్సిపాలిటీ/కార్పొరేషన్ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా సమావేశాల్లో కూడా పాల్గొనే అవకాశం దక్కనుంది. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తనకి ఈ ఎమ్మెల్సీ గొప్ప అవకాశం అని, ఈ అధికారిక హోదా ను ఉపయోగించి, మంగళగిరి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పంచుమర్తి అనురాధ తెలిపారు.

చైతన్యరథం

# టీడీపీ మినీ మేనిఫెస్టోతో వైసీపీ శ్రేణుల్లో దడ

- వైకాపా పాలనంత మోసపూరితం. అవినీతిమయం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్



**కాకినాడ(చైతన్యరథం):** మే నెలలో మహానాడు వేదికపై టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో అధికార వైకాపా ప్రభుత్వంలో వణుకు పుట్టిందని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్నో ప్రాజెక్టులను పూర్తి దశలోను మరి కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని ఏమాత్రం అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం ముందుకు తీసుకు వెళ్లలేదని అటువంటి వాటిని తెలియజేస్తూ ఆదివారం జగ్గంపేట నుండి బస్సు యాత్రను ప్రారంభిస్తున్నట్లు జ్యోతుల తెలిపారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ని తొమ్మిది లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊభిలోకి కూరుకుపోయెలా చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు అభివృద్ధి చేస్తూ, సంక్షేమం నిర్వహిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పదంలో పయనింప చేశారని చెప్పారు. నవరత్నాలు పేరుతో ప్రభుత్వం 99% పైగా హామీల అమలు చేసావని చెప్పారని ఎన్నో అబద్ధాలు, మాయ మాటలతో అధికారంలోకి వైకాపా ప్రభుత్వం వచ్చిందన్నారు వచ్చిన తర్వాత అమ్మ ఒడి, ఆసరా, పింఛన్ల, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి పథకాలను సరిగ్గా అమలు చేయక పోగా సామాన్య ప్రజలను మోసం చేసిందన్నారు. ఒక్క ఇళ్లస్థలాలు కొనుగోలులోనే 6500 కోట్ల రూపాయలు దోపిడీ చేశారని ఆరోపించారు . ఆదివారం ఉదయం 10 గంటలకు జగ్గంపేట నుండి బస్సు యాత్ర ముఖ్య నాయకులు, నియోజ వర్గ ప్రతినిధులతో మల్లిసాల మీదుగా మల్లవరం వెళ్తామని అక్కడ టిడిపి ప్రభుత్వం 135 కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకం అలాగే ఉందని అది గడిచిన నాలుగేళ్ల కాలంలో ముందుకు వెళ్లలేదన్నారు. అక్కడి నుంచి తిరిగి జగ్గంపేట వచ్చి కాపు కళ్యాణమండపం, స్టేడియం నిర్మాణం మధ్యలో ఆగిపోయాయని ఆ తర్వాత తాళ్లూరులో ఎత్తిపోతల పథకానికి టిడిపి హాయంలో జరిగిన అభివృద్ధి తప్పా మధ్యలో మరేమి నిర్మాణాలు పూర్తి చేయలేదన్నారు. అక్కడి నుంచి ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, కాకినాడ సిటీలతో ఈ బస్సు యాత్ర ముగుస్తుందని చెప్పారు. అధికార వైకాపా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో మోసం చేసిందని అరకొర సంక్షేమంతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ టిడిపి హయాంలో అర్హులందరికీ పథకాలు అందించారన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలిచి అధికారం చేపడుతుందని నవీన్ ధీమా వ్యక్తం చేశారు. మినీ మేనిఫెస్టోకే వైకాపా నాయకులు బెంబేలెత్తుతున్నారని పూర్తిస్థాయి మేనిఫెస్టో ఈ ఏడాది దసరా తర్వాత విడుదలవుతుందని నవీన్ అన్నారు. ఈ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడే విధంగా ఉంటుందని నవీన్ తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

---

# వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో చేసింది గోరంత.. దోచింది కొండంత

- పెడన నియోజకవర్గం ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్




**పెడన(చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో చేసింది గోరంత, దోచింది కొండంతని, ప్రజలను ఇంకా మోసం చేయాలని అబద్ధపు మాటలు మూటగట్టుకుని ఇంటింటికి తిరిగే కార్యక్రమం చేపట్టారని ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన నియోజవర్గం, కృత్తివెన్ను మండలం పడతడిక గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే నినాదంతో నాలుగవ రోజు ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను ఇంటిం టికి ఇచ్చి రాబోయే రోజుల్లో మన మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు వృద్ధులకు నిరుద్యోగులకు రైతులకు ఏ విధంగా మేలు చేయాలని ఉద్దేశంతో ఒక ప్రణాళిక రూపుదిద్దుకొని మినీ మేనిఫెస్టోను రిలీజ్ చేయడం జరిగింది దీని ద్వారా మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది ఇప్పుడు వున్న వైసీపీ ప్రభుత్వం ప్రజలను ఇంకా మోసం చేయాలని అబద్ధపు మాటలు మూటగట్టుకుని ఇంటింటికి తిరిగే కార్యక్రమం చేపట్టింది. 2019 ఎలక్షన్‌లో జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అని నవ మోసాలు చేయడం జరిగింది. ఇవే కాకుండా ప్రజల ఆస్తులకు గండి కొడుతూ, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ మూసి వేయించి ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు సంక్షేమ పథకాలు నిలుపుదలచేసి,ఎస్సీ నిధులు పక్కదారిన.... స్వలాభాలకు ఖర్చు చేయటం జరిగిదని ఆయన అన్నారు. వీరు ఈ నాలుగు సంవత్సరాలలో గోరంత చేసి కొండంత చూపిస్తూ ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రాష్ట్రం బాగు పడాలంటే నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు కోరుకుంటు న్నారు అని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమం లో కృత్తివెన్ను మండల పార్టీ అధ్యక్షులు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, పడతడికి టిడిపి నాయకులు పాలపర్తి ప్రకాశం బూత్ కన్వీనర్లు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# నవరత్నాలతో పేరిట నవమోసాలు

- ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మంత్రి నెట్టెం రఘురామ్

**విజయవాడ (చైతన్యరథం) :** వైసీపీ అధినేత జగన్ నవరత్నాల పేరుతో పేదల్ని నవమోసాలు చేస్తున్నారని గత ఎన్నికల్లో దాదాపు 40 వాగ్దానాలు చేశారని, 98 శాతం హామీలను అమలు పరిచామని జగన్ చెబుతున్నాడు, వాస్తవానికి నిజాన్ని పరిశీలిస్తే దాదాపు 97.5% అమలు కాలేదనేది తెలుగుదేశంపార్టీ పరిశీలనలో తేలిందని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అద్యక్షులు నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నవరత్నాలు తొమ్మిది, వాటి ఉప నవరత్నాల కింద 40 వాగ్దానాలను ఎన్నికల ముందు ప్రతి సభలో జగన్ చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చిన అనంతరం పరిపాలనంతా రివర్స్ పరిపాలనలో జరుగుతుందన్నారు. నవరత్నాల్లో 1.వైఎస్సార్ రైతు భరోసా, 2. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 3.పెన్షన్లు, 4.అమ్మ ఒడి, 5.హౌసింగ్, 6.ఫీజు రీయింబర్స్‌మెంట్, 7.వైఎస్సార్ జలయజ్ఞం, 8.మద్య నిషేధం, 9.వైఎస్సార్ ఆసరా-చేయూత.. వీటన్నింటిలో ఒక్కోదాన్ని పరిశీలిస్తే జగన్‌మోహన్‌రెడ్డి బండారు బయటపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పూర్తిగా ప్రజాధనం లూటీ చేస్తూ... సంక్షేమం అనే ముసుగులో ప్రజల్ని దోచు కుంటున్నారని అన్నారు. మరోవైపు తన బంధువులకి, స్నేహితులకు కాంట్రాక్టర్ల రూపేణా లబ్ధి చేకూర్చుతూ నియంతలా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. 98శాతం హామీలను అమలు చేశానంటే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని, రాష్ట్రంలో నిరంకుశత్వం రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, అభివృద్ధి ఎక్కడా లేదని, వాలంటీర్ల వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాలుగేళ్లలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాలేదని, ఉపాధి లేక చదువుకున్న యువత ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైసీపీ పాలనకు చరమగీతం పాడాలని రఘురామ్ కోరారు.

## రాష్ట్రంలో విద్యుత్ పెంపునకు నిరసనగా..

# అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

▼ శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జి కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట(చైతన్యరథం):** విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఎస్ కోట దేవి జంక్షన్ కూడలి నుంచి కరెంటు ఆఫీసుల వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అఖిలపక్ష పార్టీలతో కలిసి నిరసన కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ చార్జీలను, అలాగే ట్రూ అప్ చార్జీల పేరుతో యూనిట్‌కి 40పైసలు చొప్పున అదనంగా వసూళ్లు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం వేశారని, అలాగే రైతుల మెడలో ఉరితాళ్ళుగా స్మార్ట్ మీటర్లను శ్రీకాకుళం జిల్లాలో ఒక మోడల్ ప్రాజెక్టుగా ప్రారంభించేలా ప్రభుత్వం నిర్ణయం చేసిందని, ఇలా విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ రాష్ట్రస్థాయి అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్ణయం మేరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో అఖిలపక్షం సమావేశాలు నిర్వహించటంతో పాటు నియోజకవర్గ స్థాయిలో కరెంటు ఆఫీసుల వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు తలపెట్టినట్టు ఆమె అన్నారు. అలాగే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈతకాయ ఇచ్చి తాటకాయ తీసుకున్న చందంగా ఈ నాలుగేళ్ళలో ప్రజలపై రూ.50 వేల కోట్ల విద్యుత్ చార్జీల అధిక భారం మోపిందని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం అమ్మఒడి తదితర పథకాలను డీబీటీ ద్వారా ప్రభుత్వం సంవత్సరానికి రూ.లక్ష 50 వేల కోట్లు ప్రజల ఖాతాల్లో వేస్తే ప్రజలపై మోపిన అధిక ధరలు, పన్నులు ద్వారా రూ.3లక్షల కోట్లు భారం ఈ.ప్రభుత్వం వేసిందని విమర్శించారు. ప్రజలు ప్రభుత్వం ఇచ్చింది ఎంత? మనపై వేసిన భారం ఎంతన్నది పెన్ను, పేపర్ పట్టుకుని లెక్కలు వేస్తే ప్రభుత్వ దుర్నీతి బయట పడుతుందని స్పష్టం చేశారు. తండ్రి రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కూడబెట్టిన ఆస్తుల్లోంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఏమైనా ధారపోస్తున్నారా అని ప్రశ్నించారు. విద్యుత్ కార్యాలయాల వద్ద చేసే భారీ ధర్నా కార్యక్రమంతో ప్రభుత్వానికి మేలు కొలుపు దామని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించే వరకు తాము తలపెట్టిన ఉద్యమంలో రైతులతో పాటు అధికార వైసీపీ, ఇతర అఖిల పక్ష పార్టీలు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు, ధర్నా కార్యక్రమాలు అఖిలపక్ష పార్టీలతో కలిసి చేపడతామని హెచ్చరించారు. కరెంటు ఆఫీసు వద్ద తలపెట్టిన భారీ ధర్నా కార్యక్రమం విజయవంతం చేద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమానాజీ, రాష్ట్ర ఐటీడీపీ సెక్రటరీ చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, నియోజకవర్గం ఐటీడీపీ ఇంచార్జి అనకాపల్లి చెల్లయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పి. కామేశ్వరరావు, మద్ది కృష్ణ, స్వామి, మోపాడ మధు.జనసేన నాయకులు వచ్చిన సన్యాసినాయుడు, కోట్యాడ రామకోటి, లోక్ సత్తా నియోజకవర్గ అధ్యక్షుడు కాంద్రేగుల ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పదాల మనిబాబు, హెచ్.నానాజీ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖపట్నం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టారు, విశాఖపట్నం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, వీరభద్రపురం మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, నియోజకవర్గ వాణిజ్య విభాగం సభ్యులు ఇమంది దేముడు బాబు, నాయకులు కార్యకర్తలు యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అండతోనే ఎంపీటీసీ కీచకత్వం

- ▼ ఎంపీటీసీ వేమూరి మోహన్ వేదింపులతోనే ఆత్మహత్యాయత్నం
- ▼ ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకపోవడం దుర్మార్గం
- ▼ బాధితురాలిని ఆసుపత్రిలో పరామర్శించిన వర్ల కుమార్ రాజా, రావి వెంకటేశ్వరరావు



**పామర్రు (చైతన్యరథం):** ''నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అండతో కీచకులు పేట్రేగి పోతున్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఎంపీటీసీ వేమూరి మోహన్ అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. ఎంపీటీసీ మోహన్ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం చేసిన అంగన్వాడీ కార్యకర్త అన్నపూర్ణమ్మను పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా, రావి వెంకటేశ్వరరావు పరామర్శించారు. రాజీనామా పేరుతో ఒత్తిడి చేయడం, ఆమె కుమార్తెలపై లైంగిక వేదింపులు భరించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి ఎమ్మెల్యేనే ప్రధాన కారణం. 22 సంవత్సరాలుగా కుటుంబానికి ఆధారంగా ఉన్న అంగన్వాడీ పోస్టును తన మేనకోడలికి కట్టబెట్టేడం కోసం ఎంపీటీసీ మోహన్ ఏకంగా లైంగిక వేధింపులకు దిగుతుంటే, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అండగా నిలవడం సిగ్గుచేటు.

గతంలో కూడా ఇదే విధమైన లైంగిక వేధింపుల ఘటనలు చోటు చేసుకున్నప్పటికీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఒత్తిడితో పోలీసులు కేసు నమోదు చేయకుండా బాధితుల్ని ఇబ్బంది పెట్టారు. కైలే అనిల్ కుమార్, ఎంపీటీసీ మోహన్‌పై తక్షణమే చర్యలు తీసుకోకుంటే మహిళలే వైసీపీ నాయకులను తరిమికొట్టే పరిస్థితిని వస్తుందన్నారు.

## కామవరపు కోటలో ఓటర్ వెరిఫికేషన్ 100శాతం పూర్తి

▼ మండల టీడీపీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ



**కామవరపుకోట(చైతన్యరథం):** కామవరపుకోట మండలంలో ఓటర్ వెరిఫికేషన్ 100 శాతం పక్కగా పూర్తి చేశామని,అందుకు సహకరించిన గ్రామ కమిటీ అధ్యక్షులను,క్లస్టర్,యూనిట్ ఇంచార్జిలను,మండలంలోని ఇతర నాయకులను కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ప్రశంసించారు. హౌస్ మ్యాపింగ్ కూడా పక్కాగా నిర్వహిస్తు న్నామని 60 శాతం పూర్తి అయ్యింద ని,బూత్ కన్వీనర్లు పూర్తి స్థాయిలో ఆక్టివ్ అవ్వాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర కార్యాలయంచే అందుకున్న ప్రశంసలు కామవరపు కోట మండలం లో పార్టీ పనిలో భాగస్వాములు అయ్యిన ప్రతి ఒక్కరికీ చెందుతాయి అని అన్నారు.ప్రతి ఓటర్ పై ఆయా పరిధిలోని క్లస్టర్,యూనిట్,ముఖ్యంగా బూత్ కన్వీనర్‌లకు పూర్తి అవగాహన వుండాలని కిలారు విజ్ఞప్తి చేశారు.రానున్న ఎన్నికలు ఎంతో కీలకమైనవి అని,వైసిపి అవకత`కలకు పాల్పడే అవకాశం ఇవ్వకుండా వుండాలంటే మనకు ప్రతి ఓటర్ పై అవగాహన తో వుండి అప్రమత్తతగా వుండాలని సత్యనారాయణ తెలిపారు. టిడిపి అధినేత చింతలపూడి అభ్యర్థిని ఎవరిని ప్రకటించినా అందరూ ఐక్యంగా పనిచేసి టిడిపిని గెలిపించడానికి సమాయత్తం కావాలని శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# అవగాహన లేని మంత్రి జోగిని చూస్తే జాలేస్తుంది

- అచ్చెన్నాయుడుతో చర్చకు వచ్చే స్థాయి నీది కాదు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఏ గ్రామంలో నైనా జోగి రమేష్‌తో చర్చకు నేనే సిద్ధం
- టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి



**విజయవాడ (చైతన్యరథం) :** మంత్రి జోగి రమేష్ అవగాహలేనితనాన్ని చూస్తుంటే జాలేస్తుందని, మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తనతో రచ్చకు రావాలని సవాల్ విసరడం అతనిలోని అనుభవ రాహిత్యాన్ని బయటపెట్టుకున్నట్లుగా ఉందని టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మండిపడ్డారు. మంత్రి జోగి రమేష్‌తో చర్చకు అచ్చెన్నాయుడు లాంటి సీనియర్ నేత అవసరం లేదని, వైసీపీ మ్యానిఫెస్టోలోని పథకాల అమలు గురించి చర్చించేందుకు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని ఏ గ్రామంలోనైనా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని గురుమూర్తి తిరిగి సవాల్ విసిరారు. చంద్రబాబు ఇంటిపైకి దాడికి యత్నించి మంత్రి పదవి తెచ్చుకున్న జోగి రమేష్... చరిత్ర మర్చిపోయి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అధికారం ఉంది కదా అని నోటకొచ్చినట్లు మాట్లాడితే నాలుక తెగ కొస్తామన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని దద్దమ్మ జోగి రమేష్... మంత్రి పదవీ చేపట్టిన అనంతరం పేదలకు ఎన్ని ఇళ్లు కట్టించారో చెప్పగలరా? అని ప్రశ్నించారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని, రాజధాని అమరావతి, పోలవరం లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను దెబ్బతీశారని అన్నారు. ల్యాండ్, శ్యాండ్, లిక్కర్, మైనింగ్ మాఫియాలతో రాష్ట్రాన్ని విచ్చలవిడిగా దోచేస్తున్న జగన్ రెడ్డి బ్యాచ్ కి అభివృద్ధి అంటే ఎంటో తెలుసా? అని గురుమూర్తి నిలదీశారు. ప్రజావేదిక కూల్చివేతతో అరాచక పాలనకు శ్రీకారం చుట్టిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేసిందన్నారు. నిత్యం దళితులు, బడుగు బలహీన వర్గాలపై దాడులకు తెగబడుతూ భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. టీడీపీ హయాంలో మంత్రిగా నారా లోకేష్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు, 2,737 కిలోమీటర్ల బిటి రోడ్లు 13,826 కిలోమీటర్ల గ్రావెల్ రోడ్లు, 12918 గ్రామ పంచాయతీలలో 60 లక్షల ఎల్ఈడి బల్బులను అమర్చి గ్రామీణ ప్రాంతాల్లో ఎల్ఈడి వెలుగులు నింపారని తెలిపారు. అంతేకాక 5565 అంగన్వాడీ కేంద్రాలు 2071 పంచాయతీ భవనాలు 2251 స్మశాన వాటికల అభివృద్ధి 7,813 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు 369 మండల శ్రీ శక్తి భవనాలు నిర్మించడం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ రూపురేఖలు మార్చారని అన్నారు. ఇలా ఈ నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జగన్ అండ్ కో చేపట్టిందా? చెప్పాలన్నారు.

## సేజ్‌లో ప్రమాదాలకి కారణం ముమ్మాటికీ అమర్నాథ్ అసమర్ధతే

- పరిశ్రమశాఖ మంత్రిపై బుద్ధ నాగ జగదీష్ ఫైర్



**అనకాపల్లి (చైతన్యరథం) :** అచ్యుతాపురంలోని ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో భద్రతా చర్యల లేమి, అధికారుల నిర్లక్ష్యం కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అయినా ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అసమర్థత వల్ల సెజ్‌లో తరచూ ప్రమాదాలు జరుగుచున్నయని, మంత్రి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. అచ్యుతాపురం సాహితీ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలడంతో ఇద్దరు చనిపోయారని, ఐదుగురు కార్మికులు కొట్టుమిట్టాడుతున్నావైనం చాలా బాధాకరమన్నారు. పరిశ్రమల యాజమాన్యంతో మంత్రి అమర్నాథ్ కుమ్మక్కై నెలవారి లంచాలు తీసుకొని భద్రతా చర్యలు గాలికి వదిలేసారని నాగ జగదీష్ మండిపడ్డారు. అచ్యుతాపురం ఎస్ఈజడ్‌లో సీడ్స్ దుస్తుల తయారీ పరిశ్రమలో ప్రమాదం జరిగిన దానికి కారణాలు ఇప్పటికీ వెల్లడించలేదని, పరిశ్రమల మంత్రి వేసిన కమిటీ రిపోర్టు నేటికీ బహిర్గతం కాకపోవడం వెనకున్న రహస్యం ఏంటో చెప్పాలన్నారు. పరవాడ ఫార్మాసిటీ, సేజ్‌లో అమర్నాథ్ మంత్రి అయిన తర్వాత అనేకమంది కార్మికులు చనిపోవడం వారి కుటుంబాలు అనాథలుగా మిగిలిపోయారని కనీసం ప్రభుత్వం ఆదుకున్న చర్యలు కనపడలేదన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి 50 లక్షలు, పరిశ్రమ యాజమాన్యం నుంచి మరో 50 లక్షలు వేరసి కోటి రూపాయలు తక్షణమే విడుదల చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు గాయపడిన కార్మికులకు ప్రమాద తీవ్రతను బట్టి ఎక్స్ గ్రేషియా 10 లక్షల ప్రకటించాలన్నారు. అచ్యుతాపురం ప్రమాదా నికి నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి అమర్‌నాథ్ రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.



తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం పాత కొట్టాం గ్రామంలో 'మీ ఇంటికి మీ దివ్య' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య , సీనియర్ నాయకులు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యనమల కృష్ణుడు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు హాజరయ్యారు.

## బస్సు యాత్రను విజయవంతం చేయండి

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



**కాకినాడ(చైతన్యరథం):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మీ భవిష్యత్తుకు మా గ్యారెంటీ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ జగ్గంపేట నియోజకవర్గంలో బస్సుయాత్ర ప్రారంభిస్తున్నామని ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి టిడిపి నాయకులు ఇందులో పాల్గొంటారని టీడీపీ హయాంలో జగ్గంపేట నియోజకవర్గంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన జగ్గంపేటలో మోడ్రన్ డిగ్రీ కళాశాల అవరణలో గల ప్రదేశములో రెండు కోట్ల రూపాయలతో కాపు కళ్యాణ మండపం మరో రెండు కోట్ల రూపాయలతో ఆడిటోరియం ను పనులు ప్రారంభించడం జరిగింది. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిపై శ్రద్ధ లేకపోవడంతో మధ్యలోనే వాటి పనులు ఆగిపోయాయి. మల్లవరం ఎత్తిపోతల పథకం నిమిత్తం గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 132 కోట్ల రూపాయలను కేటాయించి సుమారుగా 9,000 ఎకరాల భూములకు సాగునీరు అందించేందుకు మొల్లేరు, మల్లవరం, గోవిందపురం గ్రామాలకు త్రాగునీరు అందించేందు కు ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నిర్మాణం ఎక్కడ ఒక్క అడుగు ముందుకు వేయ లేదు. అదేవిధంగా గోవిందపురంలో సచివాలయ నిర్మాణాలు తోపాటు జగ్గంపేట పట్టణంలో పలు సంక్షేమ కార్యక్రమాలను తుంగలో తొక్కారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నాలుగు సంవత్సరాల్లో చేసిన అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జగ్గంపేట, గండేపల్లి, గోకవరం మండలాల్లో ఈ బస్సు యాత్ర నిర్వహించ నున్నారు దీంతో పాటు రచ్చబండ కార్యక్రమాన్ని గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటలో పరిణయ ఫంక్షన్ హాల్‌లో ముగింపు సభ జరుగుతుందని జరిగే బస్సు యాత్రకు నియోజవర్గం నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతి భావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## జగన్ పాలనలో ..
# చరిత్రలో కనీవినీ ఎరుగని సంఘటనలు

▼ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమరావతిపై విషం కక్కడమే జగన్ పని
▼ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం



అమరావతి: (చైతన్యరథం) : రాజధాని ప్రాంతంలో తెలుగుదేశం భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో పాల్గొన్న ప్రత్తిపాటి విధ్వంసం తప్ప అభివృద్ధి తెలియనటువంటి జగన్ ముఖ్యమంత్రిగా రావడమే ఏపీ దురదృష్టకరమని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. రాజధాని అమరావతిపై విషం చిమ్మడం... కోలుకోకుండా దెబ్బతీయడం.. సర్వనాశనం చేయడమే సీఎం జగన్ ఏకైక అజెండా అని ప్రత్తిపాటి విమర్శించారు. తాడికొండ నియోజకవర్గ పరిధిలో జరిగిన టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్యరథ యాత్రలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. తొలుత నేలపాడు ఆంజనేయస్వామి ఆలయంలో టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండరాజుపాలెంలో టీడీపీ హయాంలో నిర్మించిన ఎమ్మెల్యేల వసతిగృహాలు, లింగాయపాలెం వద్ద రాజధానిలో దుండగులు రోడ్లను ధ్వంసం చేసి మట్టి, కంకర తరలించిన ప్రదేశంలో సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్దండరాయుని పాలెంలో రాజధాని అమరావతి కోసం ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రదేశంలో టీడీపీ నేతలు సెల్ఫీ దిగారు. రాజధాని అమరావతి ప్రాంతాన్ని అటవిక ప్రాంతంగా మార్చేశారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. ఐదు కోట్ల ఆంధ్రులు సహించరాని, చేయరాని తప్పిదం జగన్ చేశారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. చరిత్రలో కనీవినీ ఎరుగని ఘటనలు సీఎం జగన్ పాలనలోనే జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు.

ప్రజా రాజధానితో పాటు త్యాగాలు చేసిన రైతులను రోడ్డున పడేశారని పేర్కొన్నారు. రూ.2 లక్షల కోట్ల విలువైన సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అమరావతిని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధానిగా అమరావతి తమకు సమ్మతమేనంటూ ప్రతిపక్ష నేత హోదాలో నాడు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జగన్ అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా మాట మార్చేశారు. అమరావతి నాశనమే ఏకైక అజెండాగా విష ప్రచారానికి తెరతీశారని ప్రత్తిపాటి ఆరోపిం చారు. పాలనా వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల పాట పాడుతూ.. ప్రజా రాజధాని అమరావతిని పాతాళంలోకి తొక్కేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం తగదని అన్నారు. 2024 తర్వాత వైసీపీ అడ్రస్ గల్లంతవుతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# ఇంకా ఎంతమంది దళితులను పొట్టనపెట్టుకుంటారు జగన్?

▼ దళిత ద్రోహి జగన్ రెడ్డి : ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్



**పుట్టపర్తి (చైతన్యరథం)** : దళితులను చంపి డోర్ డెలివరీ చేయడం, దళిత మహిళలలను ట్రాక్టర్‌తో తొక్కించి చంపడం, మాస్కు అడిగిన డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా క్షోబపెట్టి చనిపోయేటట్లు చేయడం, ఎస్సీ కార్పొరేషన్ నిధులు వేరే పథకాలకు మళ్లించడం వంటి కార్యక్రమాలు రాష్ట్రంలో నిత్యకృత్యమయ్యాయని ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ మండిపడ్డారు. వారానికి నలుగురు దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదన్నారు.

ముఖ్యమంత్రి జగన్ ఇటీవల పేదలకు, పెత్తందారులకు అంటూ కొత్త పలుకులు పలుకుతున్నారని, వాస్తవానికి జగన్ కంటే పెత్తందారి ఈ రాష్ట్రంలోనే లేరని అన్నారు. దళితుల అభ్యున్నతికి జరగాలన్నా...దళితులపై అత్యాచా రాలు, దాడులు ఆగాలన్నా చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, బేకరీ గంగాధర్, రాజశేఖర్ బాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.శ్రీరాములు, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, కార్యదర్శులు చెంద్రాయుడు, సుబ్రహ్మణ్యం, పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు యశోద రాయుడు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాల పేరుతో నవ మోసాలు

**- నూజివీడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు**



**నూజివీడు(చైతన్యరథం):** మాట తప్పడం లో జగన్‌ను మించిన ఘనుడు ఎవరూ లేరని మేనిఫెస్టో ను భగవద్గీత, బైబిల్ లా అచరిస్తానన్న జగన్ రెడ్డి తాను ఇచ్చిన హామీలలో 95 శాతం హామీలను కూడా అమలు చేయలేదని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. ముసునూరు మండలం వెల్బర్ల గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అవ్వ తాతలకు 3000 పింఛను ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్నికల సమీపిస్తున్న అ హామీని నిలబెట్టుకో లేదన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఇంటికి రెండు పింఛన్లు కూడా ఇచ్చారని కానీ జగన్ రెడ్డి అవ్వ తాతల్లో ఒక్కడికి మాత్రమే పెన్షన్ ఇచ్చి మరొకరికి ఇవ్వకుండా మొండి చేయి చూపారన్నారు ఇక ప్రత్యేక అవసరాలు గలవారికి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలోనే 3000 పెన్షన్ ఇచ్చామని ఇప్పుడు జగన్ రెడ్డి ఏం పెంచాడన్నారు. పేదలకు పక్క ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి తరువాత లబ్ధిదారులే ఇల్లు కట్టుకోవాలన్నారని ఒక్క రూపాయికి ఇల్లు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానన్న జగన్ రెడ్డి ఆ మాట ఎందుకు నిలబెట్టుకో లేదన్నారు. ఇక పేద విద్యార్థులకు చదువుల కయ్యే ఖర్చును పూర్తిగా భరిసామన్న జగన్ రెడ్డి మాట మరిచి వార్షిక ఫీజును 30 వేలకు కుదించి అది కూడా ఇవ్వడం గగనం అవు తుందన్నారు. ఫలితంగా చదువు పూర్తి చేసుకున్న వారు సర్టిఫికెట్లు పొందలేక నానా ఇబ్బందులు పడుతున్నాం'న్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ అంటూ..

# అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిన జగన్

- టీడీపీ హయాంలో మేం చేసిన అభివృద్ధిని గర్వంగా చెబుతాం
- పల్లె నిద్ర చేపడితే కరెంట్ తీసి ఇబ్బందులు పెడుతారా?
- టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు రెండు సెంట్ల స్థలం
- జగన్ ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు



**మైలవరం(చైతన్యరథం):** ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిన ఘనత జగన్ రెడ్డిదని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు ఆరోపించారు. తెదేపా హయాంలో మేం చేసిన అభివృద్ధిని గర్వంగా చెబుతున్నాం నాలుగేళ్లల్లో మీరు చేసింది ఏంటి అని ప్రశ్నిస్తూ.. జగన్ సర్కార్ కు మాజీ మంత్రి దేవినేని ఉమా సెల్ఫీ చాలెంజ్ విసిరారు. భవిష్యత్తు గ్యారెంటీ పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మైలవరం పట్టణంలో నాలుగవ రోజు చిన్న గూడెం, జంగాల ఏరియా, నారాయణనగర్, మాలపల్లి, చంద్రబాబు నగర్ లలో పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా తెదేపా హయంలో నిర్మించబడి నిరుపయోగంగా ఉన్న అంగన్‌వాడీ స్కూల్ బిల్డింగ్ వద్ద నుండి జగన్ సర్కార్‌కు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ...చిన్న హరిజనవాడలో టీడీపీ వేసిన సిమెంట్ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, ఇతర నిర్మాణాలు తప్ప ఏం కనిపించడం లేదు. తాగునీటి సమస్య కూడా పరిష్కరించలేని అసమర్ధ పాలకులు నేడు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో కృష్ణ జలాలు రోజు వచ్చాయి, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. 124 రూపాయలకు టమాట వెళ్ళింది అంటే ఏవిధంగా పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు.. రైతు బజారు వ్యవస్థను చంపేశారన్నారు. పల్లెనిద్ర, భవిష్యత్తుకి గ్యారెంటీలో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి వివరిస్తున్నామని, పల్లె నిద్ర అని నేను తిరుగుతుంటే ఇక్కడ నిద్ర పోతుంటే ఆ ప్రాంతంలో కరెంట్ తీసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. నేను వారి సమస్యల్ని తెలుసుకుంటుంటే ఇంటిలిజెన్స్ వారికి ఏం పని ఇక్కడ అని ప్రశ్నించారు. ఇదిగో మేం చేసిన అభివృద్ధి అని గర్వంగా చెబుతున్నాం.. మీరు చేసింది ఏంటో చెప్పండని వాపోయారు. ఎమ్మెల్యే ఇక్కడ కొండలను కొట్టేసాడు.. బూడిద దోచేశాడు వీళ్ళా పాలకులు ? నేడు అమెరికా పోయాడు దోచుకోవడానికి ! ఈ



ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గర పడ్డాయి.

తొంద రలోనే అన్ని వర్గాల ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. నేను పూరగుట్టలో 80 ఎకరాల్లో రెండు సెంట్లు స్థలం ఇస్తే ఈ ఎమ్మెల్యే స్థలాలు ఇవ్వలేదని పూరగుట్ట అబద్ధాల గుట్ట అని మాట్లా డాడు. పూరగుట్టలో నేను రెండు సెంట్లు ఇచ్చానని నన్ను పోటు పొడిచారు.. సెంటున్నర పట్టా ఇస్తు న్నారు రేపు అధికారంలోకి రాగానే రెండు సెంట్లు పేదలందరికీ అందజేస్తా అని దేవినేని భరోసా ఇచ్చారు.

# అభివృద్ధి పేరుతో వైసీపీ నాయకుల దోపిడి

- మంచినీటి కుళాయి పైప్ లైన్లకు గుంతలు వదిలేసిన మున్సిపల్ సిబ్బంది
- పనులు పూర్తిచేయ్యాలంటే 4వేలు కట్టాలంటూ వేదిస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా అనుచరుడు అమర్నాథ్
- ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ట్యాంకర్ల నీటిని సరఫరా చేయాలని నసీర్ డిమాండ్



**గుంటూరు తూర్పు (చైతన్యరథం) :** గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు మొహమ్మద్ ముస్తఫా వారి డివిజన్‌లో మద్దిరాల కాలనీ గత వారం పైపు లైన్‌ల నిర్మాణం అంటూ రోడ్లు మధ్యలో గుంతలు తీసి, మంచినీళ్ల కుళాయి సరఫరాను నిలిపివేసి తీసిన మట్టిని ఇళ్ల ముందు వేసి ఉన్న నీటి కుళాయిని పునారదించాలన్న పనులు ముందు కు సాగాలన్న ప్రతి ఇంటికి 4000వేల రూపాయలు ఇవ్వాలని స్థాని కంగా నివసించే పేద మధ్య తరగతి ప్రజలను వైసీపీ నాయకులు వేదిస్తున్నారంటు స్థానిక మహిళలు నసీర్‌కి తెలిపారు. అక్కడికి చేరిన నసీర్ దగ్గరికి పెద్దఎత్తున మహిళలు చేరి కనీసం మంచి నీళ్లు కూడ తెచ్చుకోలేని దుస్థితి ఉందని పనులు చెయ్యమంటే ప్రతి ఇంటికి 4 వేలు ఇవ్వాలంటూ స్థానిక వైసీపీ నాయకుడు ఎమ్మెల్యే ముస్తఫా అను చరుడు అమర్నాథ్ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ కాంట్రాక్టర్‌తో అధికారులతో లాలూచి వ్యవహారాలు నడుపుతున్నాడని నసీర్ ఆరో పించారు. ఈ సందర్భంగామున్సిపల్ ఏఈ వెంకటే శ్వరరావును సంప్రదించి ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచి నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరపరా చెయ్యాలని, పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చెయ్యాలని నసీర్ ఫోన్ ద్వారా డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు పల్లెపోగు రమేష్,ఎన్. అమర్నాథ్, సుభాని, ఖాసీం వాలి, ఖాజా, ఎడ్లపాటి శ్రీను, కోటీయ్య చెన్నయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నెల్లూరులో యువగళం పాదయాత్ర దిగ్విజయం చేయాలి



కార్యక్రమంలో జిల్లా టీడీపీ నేత అబ్దుల్ జలీల్, నగర అధ్యక్షుడు మామి దాల మధు, తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు(చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రను నెల్లూరు నగర నియోజకవర్గంలో దిగ్విజయం చేయాలని టీడీపీ నేతలు పిలుపునిచ్చారు. నెల్లూరులోని నారాయణ మెడికల్ కళాశాలలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు నెల్లూరు నగర నియోజకవర్గ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువగళం పాద యాత్రను దిగ్విజయం చేయా లని సూచించారు.

# రాష్ట్రంలో దళిత వ్యతిరేక ప్రభుత్వం నడుస్తుంది

- రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న జగన్ ప్రభుత్వం
- బడుగు బలహీనవర్గాలపై పెరిగిపోతున్న దాడులు, దౌర్జన్యాలు
- మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



**మామిడికుదురు(చైతన్యరథం):** రాష్ట్రంలో దళిత వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మామిడికుదురులో డాక్టర్‌బి ఆర్ అంబెడ్కర్, బాబూ జగజ్జీవన్ రాం విగ్రహాలకు మాజీమంత్రి గొల్లపల్లి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ .. రాష్ట్రంలో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా బడుగు బలహీన వర్గాల పై దాడులు దౌర్జన్యాలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయ న్నారు. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి అదే దళితులకు సంకెళ్ళు వేస్తున్న ప్రభుత్వం ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన దళిత రైతులపై ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని ప్రయోగించి సంకెళ్ళు వేసిందని, దళితుల దాయదక్షిణ్యాలతో అధికారంలోకి వచ్చిన ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం అదే దళితుల్ని అణు వణువునా అవమానాలు పాలు చేస్తుందని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో సీతానగరం వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీని అడ్డుకున్న దళిత యువకుడు ప్రసాద్ కు పోలీస్ వారే శిరోముండనం చేసిన చరిత్ర ఈ ప్రభుత్వాని దని, డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే సస్పెండ్ చేసి నడి రోడ్డు మీద చేతులు వెనక్కి కట్టి అర్థ నగ్నంగా పడుకోపెట్టి చని పోయే వరకు కక్ష సాధించిన ప్రభుత్వమని విమర్శిం చారు. థామస్ అనే యువకుడిని మాస్క్ పెట్టుకో లేదని పోలీస్‌లే కొట్టి చంపేశారని. ఇది ముమ్మాటికి దళిత వ్యతిరేక ప్రభుత్వం అని ఇప్ప టికైనా దళిత సోదరులు కళ్ళు తెరచి మనకి జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వాన్ని నిలదీ య్యాలని అన్నారు. అనంత రం కొత్తపేట నియోజకవర్గం, మోడేకుర్రు గ్రామం, బలహీన వర్గాలకు చెందిన మేడిసెట్టి శ్యాం మణికంఠ మరణానికి బాద్యులు అయిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని మామిడి కుదురు మెయిన్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు.

రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరుతున్నానని మాజీ మంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి శ్రీనివాస్, వర్ధినీడి. బాబ్జి, సూద బాబ్జి, ఈలి శ్రీనివాస్, బోనం బాబు,చుట్టుగుళ్ల కిషోర్, ఉంగ్రు శ్రీరామరావు, జాలెం సుబ్బారావు, చాగంటి స్వామి, బొంతు ఏడుకొండలు, సాపే కాశీ, కంచి విశ్వనాథం, ఇంటి గణపతి, అప్పారి వెంకటే శ్వరరావు, కడలి నూకరాజు, మల్లాడి విష్ణు, కుంపట్ల బాబ్జి, మానేపల్లి రామకృష్ణ, రాయుడు శ్రీనివాస్, కొల్లాబత్తుల వెంకటరమణ, మార్లపూడి దొరబాబు, పొన్నమండ సత్యనారాయణ, కోలా రాంబాబు, పాటి గోవింద్, సుందరణీడి రాజేష్ కుమార్, నామన వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అరెస్టయిన అన్వర్ కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ




**మాచర్ల(చైతన్యరథం):** మాచర్లలో బక్రీద్ పండుగ రోజూ అక్రమ అరెస్టుకు గురైన టీడీపీ కార్యకర్త అన్వర్ బాషాఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మాచర్ల ఇంఛార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పరామర్శిం చారు. అంతేకాక జెండా చెట్టు సెంటర్ వద్ద ప్రెస్‌మీట్ పెట్టాలని ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకుని అనుమతి లేనిదే ప్రెస్‌మీట్ పెట్టుకో కూడదని చెప్పి నిరాకరిస్తే అక్కడే రోడ్డుపై బైఠాయించి ఐదు గంటల పాటు నిరసన తెలపడం జరిగిందని టీడీపీ నేతలు వాపోయారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, జూలకంటి బ్రహ్మారెడ్డి ఫోన్లో విషయం తెలిపి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అన్వర్ భాష అక్రమ అరెస్టును ఖండిస్తూ కేసును వెంటనే కొట్టేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమిర్ అలీ మాట్లాడుతూ..

పల్నాడు జిల్లాలో మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి క్రియాశీలకంగా ఉంటున్నారని అక్రమ కేసులు బనాయించి మైనార్టీలను భయభ్రాంతు లను చేయాలని వైసీపీ నాయకులు ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. గురజాల మాజీ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి మైనార్టీలకు అండగా నిలిచారని, అన్వర్ భాషాకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి షమీంఖాన్, రాష్ట్ర మైనార్టీ విభాగ అధికార ప్రతినిధి షేక్ సౌదాగర్ జానీ, అయుబ్ ఖాన్, పల్నాడు జిల్లా మైనార్టీ బాగా అద్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, మాచర్ల నియోజవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ నాగూర్, మాచర్ల పట్టణ మైనార్టీ అధ్యక్షులు మైనా, పల్నాడు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ బాజీ, కార్యనిర్వ కార్యదర్శి షేక్ కరీముల్లా, సైఫుల్ల తదితర మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# జనసేన నుండి టీడీపీలోకి చేరికలు



**కొత్తపేట(చైతన్యరథం):** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో జనసేన పార్టీ నుండి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి గ్రామ కమిటీ ఆద్వర్యంలో నియోజక వర్గ ఇంఛార్జ్ బండారు సత్యానంద రావు, వాడపాలెం గ్రామంలో తమ ఇంటి వద్ద వీరికి కండువా కప్పి, పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.

తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో చేరిన అందికీ పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని సత్యానందరావు తెలిపారు. మనమంతా పార్టీ బలోపేతానికి కృషి చేసి వచ్చే ఎన్నికలలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడానికి కృషి చేద్దామని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గానుగులు చిన్న, బోడపాటి మారుతి, వెత్స సుబ్బారావు, బండి శ్రీను, తోరాటి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

**పార్టీలో చేరినవారు:** ఉండమట్ల సత్యనారాయణ, రేలంగి పండు, ఉప్పులూరి శ్రీను, డేగల అంజి, కోలా బుజ్జి, అమత్తి సుబ్రహ్మణ్యం, కొండిశెట్టి వీరన్న తదితరులు పార్టీలో చేరారు.




టీడీపీ రాష్ట్ర ఎస్సీసెల్ అదేశాలతో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను ఖండిస్తూ కడప పట్టణంలోని అర్టీసీ బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర కడప పార్లమెంట్ ఎస్సీ సెల్ మరియు నగర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు పరిధిలోని ఎస్సీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# మాట తిప్పి మడం తిప్పడంలో జగన్ సిద్ధహస్తుడు

- పాలనలో రివర్స్ గేర్.. పలుకుల్లోనూ రివర్స్ గేర్
- నవరత్నాల్లో 97.5శాతం హామీల అమలులో విఫలం
- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ గన్నీ వీరాంజనేయులు



**ఏలూరు(చైతన్యరథం):** మాట తప్పను మడం తిప్పను అని గొప్పలు చెప్పుకునే జగన్ రివర్స్ పాలనతో మాటతప్పి మడం తిప్పారు. "మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావిస్తానని, మేనిఫెస్టోనే ఊపిరిగా ఐదేళ్లు ప్రజల కోసం పని చేస్తాను." అంటూ ప్రమాణ స్వీకారం నాడు గొప్పగా చెప్పిన ముఖ్యమంత్రి... హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మండి పడ్డారు. ఈ మేరకు శనివారం ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జగన్ ఇచ్చిన మొత్తం 40 హామీల్లో 39 అంశాల అమలు ప్రహస నంగా మారిందని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే నవరత్నాల్లో 97.5 శాతం హామీల అమలులో విఫలం కావడంతో అవి ప్రకా శించని నకిలీరత్నాలుగా మారాయని మండి పడ్డారు. మేనిఫెస్టోలో 99% అమలు చేసేశామని ఊదరగొడుతున్న ముఖ్యమంత్రి, వైసీపీ నేతలకు.. ఏం చెప్పారో, ఏం చేశారో ప్రతి విషయంపై చర్చించడానికి ముఖ్యమంత్రే వస్తారో.. మంత్రుల్ని పంపిస్తారో తేల్చుకోవాలని గన్ని వీరాంజనేయులు సవాల్ చేశారు. "ప్రధానంగా సామాజిక ఫించన్ 3,000 అని చెప్పి దశలవారీగా అంటూ దీర్ఘం తీయడం మోసంకాదా? రైతు భరోసా కేంద్రంతో సంబంధం లేకుండా ఇస్తానని అన్నింటితో కలిపి ఇవ్వడం మోసంకాదా? అమ్మవడి ఇంట్లో పిల్లలందరికి ఇసానని ఒక్కరికే ఇవ్వడం మోసంకాదా?. దశలవారీ మద్య నిషేధం అన్నావు నిషేధం ఊసే మరచావు, మద్యం ఆదాయం లేకపోతే నీ ప్రభుత్వానికి ఊపిరే లేదు. మద్యం తాగేవారిని 20 ఏళ్ళు తాకట్టు పెట్టిన చరిత్ర నీది. పేదలందరికీ ఇళ్ళు అన్నావు ఎక్కడ?. జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తున్నావు. చేయూత, ఆసరా అంటూ ఆర్భాటాలు పలికావు, ఫీజు రీయంబర్సెమెంట్ పేరిట ఫీజులు ఎగ్గొట్టావు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీ చేసావు. ఇవన్నీమాట తప్పడంమడం తిప్పడం కాదా జగన్‌రెడ్డి" అని గన్నీ వీరాంజనేయులు నిలదీశారు.

**ప్రజలకు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

"నవరత్నాల అమలులో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి లీలలను ప్రజలు అర్థం చేసుకోవాలని తెలుగుదేశం కోరుకుంటోంది. మొత్తం 40 హామీల్లో కేవలం ఒక్కటంటే ఒక్కటి మాత్రమే అమలు చేసి... 97.50 శాతం హామీల అమలులో వైఫల్యం చెందారు. తను మాట్లాడే ప్రతి మాటకు... వేసే అడుగుకు నిబద్ధత, నైతికత ఉండదని ఆయనే చాటి చెప్పారు. టీడీపీ వెల్లడించిన అంకెలు, ఆధారాలు నవరత్నాల అమలులో తన అబద్ధాల ముసుగుని తొలగించాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి గమనించి, అంగీకరించి... తానిచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని పదే పదే చెప్పినందుకు ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది. అని గన్నీ వీరాంజనేయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిరిబత్తిన వీం`వెంకట సత్యన్నారాయణ, దూసన పూడి పుల్లయ్య నాయుడు, కరణం పెద్దిరాజు, శేషాపు శేషగిరి, పడి మాల యుగంధర్, దుంగా రమణ, దూబా రమణ, యర్ల పల్లి శ్రీరామకృష్ణ, ఆదిరెడ్డి సత్యన్నారాయణ, ముప్పిరిశెట్టి సుబ్రమణ్యం, బూర్ల రామకృష్ణ, దూబా రమణ, కమ్మ పద్మ, మానే వాసు, గుర్రాన ప్రసాద్, గురజాల శ్రీను ఇతరటీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

---

# లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న మూల్పూరి సాయికళ్యాణి

- లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాధరణను చూసి వైసీపీ నేతల్లో వణుకు మొదలైంది
- యువగళం పాదయాత్ర యువతలో మనోబలం నింపి, భరోసా కల్పిస్తోంది



**హనుమాన్ జంక్షన్/గూడూరు (చైతన్యరథం) :** రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారానికి 142వ రోజుకు చేరుకున్న సందర్భంగా నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలం, వరగలి గ్రామంలో లోకేశ్ పాదయాత్రలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కల్యాణి ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఆయనతో కలిసి కొంతదూరం నడిచారు. అంతకుముందు, యువగళం క్యాంప్ సైట్ లో నారా లోకేష్ ని మూల్పూరి సాయి కల్యాణి, సురేందర్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదం అందజేశారు. జగన్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన, ఎన్ని కేసులు పెట్టి అడ్డుకోవాలని చూసినా ఎండలను, వర్షాలను సైతం లెక్కచేయకుండా నిర్విరామంగా దిగ్విజయంగా యువగళం పాదయాత్రను కొనసాగిస్తున్న లోకేష్ కు సాయి కల్యాణి కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు. అనంతరం సాయి కల్యాణి స్పందిస్తూ, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రోజురోజుకు వస్తున్న ప్రజాధరణను చూసి వైసీపీ నేతల్లో వణుకు మొదలవడంతో జిల్లా వైసీపీ నేతలు అడ్డుకుంటామని ప్రకటనలు ఇవ్వడం తగదని, ఇలాంటి చౌకబారు పనులు మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత విద్య లేకపోవడం, నిరుద్యోగం పెచ్చుమీరడం, మహిళలు, రైతుల సంక్షేమం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో యువగళం పాదయాత్ర యువతలో మనోబలం నింపుతోందని, ప్రజలకు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తోందని సాయి కల్యాణి పేర్కొన్నారు. లోకేష్ తో కలిసి యువగళం పాదయాత్రలో నడవడానికి గ్రామగ్రామాన అన్ని వర్గాల ప్రజలు పోటీపడుతున్నారన్నారు. పల్లెల్లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కష్టనష్టాలను, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ ప్రత్యక్షంగా పరిశీలించి అడిగి తెలుసుకుని రైతాంగానికి, మహిళలకు ధైర్యం చెబుతున్నారన్నారు. కులవృత్తుల వారు, వివిదవర్గాల వారు తమ గోడును లోకేష్ వద్ద మొరపెట్టుకోవడం చూస్తే తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించు కున్నారన్న విషయం స్పష్టమౌతోందన్నారు. ఇదే స్ఫూర్తితో 400 రోజుల యువగళం పాదయాత్ర విజయవంతమౌతుందని సాయి కల్యాణి ఆకాంక్షించారు.

---

## అమలుకానీ మోసపు రత్నాలు

- తోట సీతారామలక్ష్మీ



**భీమవరం(చైతన్యరథం):** అమలుకు నోచుకోని నవ రత్నాల పథకాలతో అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ, తన ఐపేక్ ద్వారా జగన్ రాష్ట్ర ప్రజలను నిలువునా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారని పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షురాలు భీమవరం నియోజవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఎన్నికల ముందు మాట తప్పను మడం తిప్పను అంటూ ఇచ్చిన 9 హామీలు వాటి కింద మొత్తం హామీలు 40 ఉండగా 39 హామీలను నెరవేర్చలేదని అధికారం చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని అప్పులుపాలుచేసి సంక్షేమాన్ని అభివృద్ధిని సర్వనాశనం చేశారని విమర్శించారు. అమలకు నోచుకోని 97.5% హామీలు అక్షరసత్యంగా మన కళ్ళకు కనపడుతున్న 99% హామీలు అమలు పరిచామని పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైయస్ జగన్ ప్రకటించిన హామీల లో వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు అమ్మ ఒడి, పేదలం దరికీ ఇల్లు, ఫీజు రియంబర్స్మెంట్, వైయస్సార్ జలయజ్ఞం, మద్యపాన నిషేధం, వైయస్సార్ ఆసరా మరియు చేయూత 40 హామీలలో అంచలు అంచలగా పెన్షన్ల పెంపు మినహా మిగిలిన 39 పథకాలు అమలకు నోచుకోలేదని తెలియజేశారు. రైతు భరోసా 12,500 రూపాయలు చెల్లిస్తామని కేవలం 7,500 రూపాయలు ఇస్తూ రైతులకు పగటిపూట 9 గంటలు కరెంటు ఇస్తామని పగలు రాత్రి కలిపిన 7 గంటలు కూడా కరెంటు ఇవ్వ కుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు.

రానున్న ఎన్నికల్లో ప్రజ లు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

## బస్సులో మంటలు

# 25 మంది సజీవ దహనం



ముంబై: మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున బస్సులో మంటలు చెలరేగటంతో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. నాగ్‌పూర్ నుండి పూణెకు వెళుతున్న విదర్భ ట్రావెల్స్‌కు చెందిన బస్సు తెల్లవారుజామున 1:35 గంటలకు బుల్దానా నగరం వద్ద సమృద్ధి-మహామార్గ్ ఎక్స్‌ప్రెస్‌వేపై బస్సు టైర్ పేలిపోవటంతో స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో ఇంధన ట్యాంకు దెబ్బతినడంతో పాటు డీజిల్ లీక్ కావడం వల్ల భారీగా మంటలు చెలరేగాయని పోలీసులు చెబుతున్నారు. బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా, ఎనిమిది బయటపడ్డారు. వీరిలో నలుగురికి మంది మాత్రమే ప్రాణాలతో గాయాలయ్యాయి. ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ ఉన్నారు. డ్రైవర్లలో ఒకరు మరణించిన వారిలో ఉన్నారు. క్లీనర్, మరో డ్రైవర్ అదృష్టవశాత్తూ బయటపడ్డారు. బస్సు తలుపులు ఉన్న వైపే బోల్తా పడటంతో ప్రయాణికులు ఎవ్వరూ బయటకు రాలేకపోయారు. డ్రైవర్ పక్కన ఉన్న క్యాబిన్ అద్దాలు పగులగొట్టి కొందరు తప్పించుకున్నారు. ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది ప్రయాణికులు నిద్రలో ఉన్నారని పోలీసులు తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే 5 లక్షల రూపాయల పరిహారం ప్రకటించారు.

## 20 నుండి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 20న ప్రారంభమై ఆగస్టు 11దవరకు కొన సాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి శనివారం తెలిపారు. ఈ సమావేశాలు పాత పార్లమెంటు భవనంలో ప్రారంభమై, మధ్యలో కొత్త పార్లమెంట్ భవనానికి మారే అవకాశం ఉంది. కొత్త పార్లమెంటు ప్రారంభమైన తర్వాత జరగనున్న మొదటి సెషన్ ఇదే అవుతుంది. ఈ సమావేశాల్లో ఉపయుక్తమైన చర్చలకు రాజకీయ పార్టీలు సహక రించాలని ప్రహ్లాద్ జోషికోరారు. వచ్చే ఏడాది లోక్ సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపికి వ్యతిరేకంగా ఐక్య ఫ్రంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రతిపక్ష పార్టీలు సమాయత్త మవుతున్న తరుణంలో ఈ సమావేశాలు వేడివేడిగా జరుగుతాయని భావిస్తున్నారు. అలాగే, ప్రధానమం త్రి మోదీ యూనిఫాం సివిల్‌కోడ్ కోసం పట్టుదలగా ఉన్న సమయంలో మరియు ఈఅంశంపై సంప్రదిం పులను వేగవంతంచేసే ఎత్తుగడల మధ్య పార్లమెం టు సమావేశమవుతోంది. ఈ సమావేశాలు 23 రోజుల పాటు సాగుతాయి. ఈ సమావేశాల్లోనే ఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ (సవ రణ) ఆర్డినెన్స్ స్థానంలో ప్రభుత్వం బిల్లును తీసు కొచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ అధికార యంత్రాం గంపై ఢిల్లీప్రభుత్వానికి అధికారాలు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పూర్వపక్షం చేస్తే కేంద్రం ఈ ఆర్డినెన్స్ తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేషనల్ రీసెర్చ్ ఫౌండేష న్ బిల్లును కూడా ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రతిపాదిత ఫౌండేషన్ సైన్స్, టెక్నాలజీ రంగాలలో పరిశోధన సామర్థ్యాన్ని పెం పొందించడానికి కొత్త నిధుల సమీకరణ ఏజెన్సీగా ఉంటుంది.

## ప్రపంచంలో నాలుగో అతి పెద్ద బ్యాంకుగా హెచ్‌డీఎఫ్‌సీ




న్యూఢిల్లీ: భారత కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద లావాదేవీగా భావిస్తున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ దాని మాతృ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ను శనివారం స్వాధీనం చేసుకోనుంది. ఈ విలీనం తరువాత మార్కెట్ విలువ పరంగా ప్రపంచంలోనే నాలుగో అతి పెద్ద బ్యాంకుగా హెచ్‌డీఎఫ్‌సీ అవత రించనుంది.విలీనం తర్వాత ఒక భారతీయ కంపెనీ మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని అత్యంత విలు వైన బ్యాంకులలో స్థానం పొందుతుంది, అగ్రస్థానా లను ఆక్రమించిన అతిపెద్ద అమెరికన్, చైనీస్ రుణ దాతలకు కొత్త సవాలుగా నిలుస్తుందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది.

హెచ్‌డీఎఫ్‌సీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థను విలీ నం చేసుకునేందుకు గత ఏడాది ఏప్రిల్ 4వ తేదీన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అవగీకరించింది. దీంతో మొత్తం 18లక్షల కోట్ల ఆస్తితో ఫైనాన్షియల్ ఒక అతి పెద్ద ఆర్థిక సంస్థ ఏర్పడినట్లయిది.

విలీనం తరువాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు దాదా పు 12 కోట్ల ఖాతాదారులు ఉంటారు. ఇది జర్మనీ జనాభా కంటే ఎక్కువ కావటం విశేషం. హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్‌కు 8,300బ్రాంచ్‌లు ఉంటాయి. మొత్తం 1,77,000కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉంటారు. అమెరికాకు చెందిన జేపీ మోర్గాన్ చేస్ అండ్ కో, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా లిమిటెడ్, బ్యాంక్ ఆఫ్ అమెరికా కార్ప్‌ల తర్వాత నాల్గవ స్థానంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నిలుస్తోంది. ఈ ఏడాది మార్చి చివరి నాటికి విలీన సంస్థ మొత్తం వ్యాపారం 41లక్షల కోట్ల రూపాయ లుగా ఉంది. విలీనంతో, సంస్థ నికర విలువ 4.14 లక్షలకోట్ల రూపాయలఽకు పైగా ఉంటుంది. రెండు సంస్థల ఉమ్మడి లాభం ఈ ఏడాది మార్చి చివరి నాటికి దాదాపు 60,000కోట్ల రూపామలకు చేరు కుంది. మొత్తం 18 లక్షల కోట్ల రూపాయల ఆస్తిని కలిగి ఉంటుంది. హెచ్‌డిఎఫ్‌సి కవలల ఉమ్మడి షేర్లు 14 శాతానికి దగ్గరగా సూచీలపై అత్యధిక వెయిటింగ్‌ను కలిగి ఉంటాయి, ఇది 10.4 శాతం వెయిటేజీతో ప్రస్తుత ఇండెక్స్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ కంటే చాలా ఎక్కువ.



### సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు

## బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు శనివారం తిరస్కరించింది. గుజరాత్‌లో 2002 గోద్రా అనంతర అల్లర్ల కేసుల్లో అమాయకులను ఇరికించేందుకు కల్పిత సాక్ష్యాలకు సృష్టించారంటూ సేతల్వాద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో సుప్రీంకోర్టు గతంలో ఆమెకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం ఆమె పెట్టుకున్న పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టులో తిరస్కరించింది. మధ్యంతర బెయిల్ పొందిన తర్వాత ఆమె ఇప్పటికే జైలు నుండి బయటపడినందున వెంటనే లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.

సెతల్వాద్ మరియు సహ నిందితులు, మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆర్‌బీ శ్రీకుమార్‌ను గుజరాత్ పోలీసులు గత ఏడాది జూన్ 25న కస్టడీలోకి తీసుకున్నారు. వారి పోలీసు రిమాండ్ ముగిసిన తర్వాత కోర్టు జూలై 2న వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. సుప్రీం కోర్టు నుంచి మధ్యంతర బెయిల్ లభించిన తర్వాత 2022 సెప్టెంబర్‌లో ఆమె జైలు నుంచి బయటకు వచ్చారు. అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక దర్యాప్తు బృందం ఇచ్చిన క్లీన్ చిట్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన మరుసటి రోజునే అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు.. సెతల్వాద్, శ్రీకుమార్, జైలు శిక్ష అనుభవిస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి సంజీవ్ భట్‌లపై ఎఫ్‌ఐఆర్) నమోదు చేశారు. 2002 గోద్రా అనంతర అల్లర్ల కేసులలో సెతల్వాద్, శ్రీకుమార్, భట్‌లు కల్పిత సాక్ష్యాలను రూపొందించి, అమాయకులను ఇరికించేందుకు కుట్ర పన్నడం ద్వారా చట్ట ప్రక్రియను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

చైతన్యరథం

# ఫ్రాన్స్‌లో చల్లారని నిరసన జ్వాలలు



ప్యారిస్: ఫ్రాన్స్‌లో నిరసనకారుల ఆగ్రహజ్వాలలు అంతకంతకూ విస్తరిస్తున్నాయి. పారిస్ శివారులోని నాన్‌టెరెస్‌లో అల్జీరియన్ సంతతికి చెందిన నాహెల్ అనే యువకుడిని ట్రాఫిక్ సిగ్నల్ వద్ద పోలీసులు కాల్చి చంపటంతో మొదలైన హింసాకాండ నాలుగు రోజులైనా తగ్గు ముఖం పట్టలేదు సరికదా దేశంలోని ఇతర ప్రాంతాలకు సైతం వ్యాపిస్తోంది. అంతకుముందు మూడు రాత్రులలో జరిగిన దానితో పోల్చితే హింసాకాండ చాలా తక్కువగా ఉందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, శుక్రవారం రాత్రి చాలా ప్రాంతాల్లో భవనాలు, వాహనాలను నిరసనకారులు దగ్ధం చేశారు. ఆందోళనకారులను అదుపు చేసేందుకు ఫ్రెంచ్ ప్రభుత్వం పలునగరాల్లో 45,000మంది పోలీసు అధికారులను మోహరించింది. ఇప్పటి వరకు చెలరేగిన హింసలో 492 భవనాలు, 2,000వాహనాలు కాలిపోయాయని ఫ్రెంచ్ ప్రభుత్వం తెలిపింది. కాగా ఒక యువకుడి మరణాన్ని సాకుగా తీసుకుని సాగిస్తున్న ఈ హింస ఏ మాత్రం ఆమోదనీయం కాదని ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఖండించారు. వరుసగా నాల్గవ రాత్రి జరిగిన అల్లర్లలో దేశవ్యాప్తంగా 1,100మందిని అరెస్టు చేసినట్లు ఫ్రెంచ్ ప్రభుత్వం శనివారం తెలిపింది. 471మంది అరెస్టులు ఉన్నప్పటికీ గురువారం రాత్రి కంటే శుక్రవారం రాత్రి కొంత ప్రశాంతంగానే ఉందని అంతర్గత మంత్రి గెరాల్డ్ దర్మానిన్ తెలిపారు. హింసను నిరోధించడానికి టీనేజర్లను ఇళ్లనుంచి బయటకు రానీయకుండా చూడాలని తల్లిదండ్రులను ప్రభుత్వం కోరింది.

అరెస్టు చేసిన ఆందోళనకారుల సగటు వయస్సు 17 సంవత్సరాలుగా ఉంది.

13 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు కూడా అదుపులోకి తీసుకున్నవారిలో ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. టిక్‌టాక్, స్నాప్‌చాట్ వంటి సామాజిక మాధ్య మాల ద్వారా హింస వ్యాప్తి చెందుతుందని పేర్కొంటూ, హింసాత్మక పోస్టులపై జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియా యాప్‌లు, వెబ్‌సైట్‌లను అధ్యక్షుడు మాక్రాన్ కోరారు. ఇలా ఉంటే ఈ అల్లర్లు పొరుగు దేశాలకు కూడా వ్యాపిస్తా యనే భయంతో జెనీవా తన సరిహద్దు పబ్లిక్ ట్రామ్‌లు,బస్సులను శుక్రవారం సాయంత్రం ఫ్రాన్స్‌లోకి ప్రవేశించకుండా నిలిపివేసింది.



## వివాదంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు

ప్యారిస్:దేశవ్యాప్తంగా చెలరేగుతున్న హింసాకాండతో ఇప్పటికే విమర్శలపాలవుతున్న ఫాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ లేనిపోని వివాదంలో చిక్కుకున్నారు. ఆయన ఒక సంగీత కచేరీలో పాల్గొన్న వీడియో శుక్రవారం బయటకు రావటంతో... ఒకపక్క అదుపులేని హింసతో దేశం అతలాకుతలమవు తుంటే దేశాధ్యక్షుడు మాత్రం తీరిగ్గా సంగీత కచేరీలో సరదాగా కాలక్షేపంచేశారంటూ అధ్యక్షుడు మాక్రాన్‌పై ఆ దేశ పౌరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలుజరుగుగుతున్న సమయంలో వాటిని పట్టించుకోకుండా మాక్రాన్.. ఎల్టన్ జాన్ సంగీత కచేరీకి హాజరై అనందించారంటూ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. దేశమంతా హింసా కాండతో అట్టుడుకుతుంటే అధ్యక్షుడు మాత్రం భార్య బ్రిగిట్టేతో కలిసి పారిస్‌లో బ్రిటిష్ గాయకుడి సంగీత కచేరీకి హాజరయ్యారని సోషల్ మీడియాలో ఏకిపడేస్తున్నారు. కచేరీ మధ్యలో ఎల్టన్ జాన్ పాదాలను అధ్యక్షుడు మాక్రాన్ నొక్కుతున్న వీడియో ఆన్‌లైన్‌లో ప్రత్యక్షం కావటంతో నెటిజన్లు మండి పడుతున్నారు. నిరసనకారులు ఫ్రెంచ్ నగరాలను తగలబెడుతుండగా, ప్యారిస్‌లోని ఎల్టన్ జాన్ సంగీత కచేరీలో మాక్రాన్ వెలుగుతున్నాడు. ఈ వీడియోల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు మంచి మూడ్‌లో ఉన్నాడు. అతను తన భార్యతో సంగీతాన్ని ఆస్వాదిస్తాడు. కష్టకాలంలో తన హోమ్ మంత్రికి అండగాఉండటం కన్నా కచేరీలో కాలుకదిపేందుకే అధ్యక్షుడు ప్రాధాన్యత ఇస్తాడు..అని నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే ఇంత వివాదానికి కారణమైన సంగీత కచేరీ జరిగింది బుధవారం కావటం గమనార్హం. అప్పటికి ఫ్రాన్స్‌లో హింసాత్మక ఘటనలు ఇంకా ఉధృతంకాలేదు.అయితే సంగీత కచేరీకిసంబంధించిన వీడియోఇప్పుడు బయటకు రావటంమాక్రాన్‌కు తలనొప్పులుతెచ్చింది.

## మార్కెట్‌లోకి దూసుకెళ్లిన లారీ



### 51 మంది మృతి

నైరోబీ: పశ్చిమ కెన్యాలో శుక్రవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన ఒక లారీ వాహనాల పైకి. మార్కెట్‌లోకి దూసుకెళ్లిన ప్రమాదంలో 51 మంది మరణించారని పోలీసులు తెలిపారు. రాజధాని నైరోబీకి వాయువ్యంగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న లోండియానిలోని రిఫ్ట్ వ్యాలీ పట్టణానికి సమీపంలో వాహన ప్రమాదాలకు ప్రసిద్ధి చెందిన ప్రదేశంలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలంలో ఉన్న అధికారులు 51 మృతదేహాలను లెక్కించారు, అయితే శిథిలాలలో ఎక్కువ మంది చిక్కుకున్నారని నమ్ముతున్నట్లు రిఫ్ట్ వ్యాలీ పోలీసు కమాండర్ టామ్ ఒడెరా అసోసియేటెడ్ ప్రెస్‌తో చెప్పారు. ఈ ప్రమాదంలో 32మంది గాయపడి ఆసుపత్రి పాలయ్యారని, రక్తదానం చేయాలని కెన్యా రెడ్‌క్రాస్ సొసైటీ కోరింది. భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడిందని,ప్రజలు ఇప్పటికీ ధ్వంసమైన వాహనాల్లో చిక్కుకున్నారని కూడాపేర్కొంది. రవాణా మంత్రి కిప్చుంబా ముర్కోమెన్ శనివారం ఉదయం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. భవిష్యత్తులో ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం మార్కెట్‌లను హైవేలకు దూరంగా మారుస్తుందని చెప్పారు. అధ్యక్షుడు విలియం రూటో మృతుల కుటుంబాలకు సంతాప సందేశాన్ని ట్వీట్‌చేశారు. ప్రమాదాన్ని "బాధ కలిగించేది" అని అభివర్ణించారు. వాహనదారులు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలనికోరారు. పాదచారులు, వ్యాపారులను ఢీకొనడానికి ముందు లారీ ప్రధాన రహదారి నుండి పక్కకు వెళ్లి అనేక వాహనాలను ఢీకొట్టిందని స్థానిక మీడియా ఉటంకిస్తూ సాక్షులు తెలిపారు.

## వార్నర్ బ్రదర్స్ స్టూడియోలో అగ్ని ప్రమాదం

కాలిఫోర్నియా: అమెరికాలోని ప్రఖ్యాత వార్నర్ బ్రదర్స్ స్టూడియోలో శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. కాలిఫోర్నియా రాష్ట్రం బర్‌బాంక్‌లోని వార్నర్ బ్రదర్స్‌స్టూడియోలో శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్ పేలటంతో ఈ ప్రమాదం జరిగింది. మంటలు వెంటనే స్టూడియో అంతటా వ్యాపించాయి. ఈ సందర్భంగా ఎగిసి పడిన పొగ బర్‌బాంక్ ప్రాంతాన్ని మొత్తం కప్పేసింది. అదృష్టవశాత్తూ వెంటనే అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. బర్‌బాంక్ అగ్ని మాపక విభాగానికి చెందిన బెటాలియన్ చీఫ్ డేవ్ బుర్క్ ప్రకారం, సమాచారం వచ్చిన వెంటనే అక్కడికి చేరుకున్న సిబ్బంది 30నిమిషాల్లో మంటలు ఆర్పివేశారన్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. భవనాలకు కూడా ఎలాంటి నష్టం జరగలేదు.వేసవి,శుక్రవారం కారణంగా చాలా మంది ఉద్యోగులు ఇప్పటికే ఆఫ్‌లో ఉన్నప్పటికీ, వార్నర్



బ్రదర్స్ ప్రతినిధి మాట్లాడుతూ, స్టూడియోలో ఉన్న ప్రతి ఒక్కరినీ చాలా జాగ్రత్తగా ఇంటికి పంపుతున్నామని చెప్పారు. దర్యాప్తు ప్రారంభించామని, అయితే, ట్రాన్స్‌మిటర్ పేలటం వల్లనే మంటలు చెలరేగాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.





# గుజరాత్ సంస్థపై ఎందుకింత ప్రేమ?




- చిత్తూరు డెయిరీ "పునరుద్ధరణ సాధ్యం కాదు" అని తేల్చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి సియంగా ఉండగా
- ఇప్పుడు చిత్తూరు డెయిరీ ఆస్తులపై జగన్ కన్ను
- క్విడ్ ప్రోకో కింద అమూల్ కి అప్పగింత
- వేల కోట్ల ఆస్తులు 99 ఏళ్ళ పాటు దారాదత్తం

**అమూల్ లాభం కోసం ఒంగోలు డెయిరీ మూసివేత**



that he was giving up. However, the Government has concluded that its revival is "impossible." Just a day before the Chief Minister made the announcement,

ANDHRA PRADESH

YSR's `no' to revival of dairy upsets farmers

Staff salaries, dues to milk suppliers pending

Staff Reporter

TIRUPATI: The fate of Chittoor Cooperative Dairy, the second largest facility in the country after the one in Anand (Gujarat), was spelt by none other than the Chief Minister Y.S. Rajasekhara Reddy, here on Friday.

The decision to drop the revival process is not being taken lightly by the cattle rearers and employees of the dairy.

At a meeting last month, the Proddatur MLA N. Varadarajulu Reddy, chairman of the panel formed to explore the revival options, stopped short of announcing that he was giving up. However, the Government has concluded that its revival is "impossible." Just a day before the Chief Minister made the announcement, the Animal Husbandry Minister G. Surya Rao, at a media conference in Palamaner, expressed the Government's inability to reopen the dairy. However, he hastened to add that the cattle rearers would not be left high and dry, indicating that women-run milk collection centres would be started in all

